RNI Regd. No. TELTEL/2023/86207

# గరుడ వార్త

తెలుగు దినపత్రిక

www.garudavarthanews.com
www.garudavarthanews.in

మేడ్చల్ మల్కాజ్గిరి సంపుటి : 2 సంచిక : 49 మంగళవారం, మార్చి 19, 2024 పేజీలు : 4

### పోక్సో కేసులో నిందితుడికి జీవితఖైదు శిక్ష

హైదరాబాద్: బాలికపై లైంగిక దాడికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధిస్తూ రంగారెడ్డి జిల్లా ప్రత్యేక కోర్టు సోమవారం తీర్పు చెప్పింది. పోలీసుల కథనం ప్రకారం%ూ% మహబూబ్‌నగర్ జిల్లా, ఉంగూరు, కొండారెడ్డిగూడెంకు చెందిన ఉప్పునూతల హరీష్ కర్మాన్‌ఘాట్‌లలో ఉంటున్నాడు. బాలికపై 2016లో లైంగిక దాడికి పాల్పడ్డాడు. బాలిక తల్లిదండ్రులకు చెప్పడంతో సరూర్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేశారు. నిందితుడిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

### ఆప్ లీడర్లతో కలిసి కవిత....

# అక్రమాలకు పాల్పడ్డారు



**హైదరాబాద్ మార్చి, 18:** ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఎంఎల్‌సి కవిత అరెస్టుపై దర్యాప్తు సంస్థ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఇడి) కీలక ప్రకటన విడుదల చేసింది. ఈ కేసులో దేశవ్యాప్తంగా ఇప్పటివరకు 245 ప్రాంతాల్లో సోదాలు నిర్వహించినట్టు పేర్కొంది. ఢిల్లీ, హైదరాబాద్, చెన్నై, ముంబైతో పాటు పలు ప్రాంతాల్లో సోదాలు నిర్వహించామని వెల్లడించింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో ఇప్పటివరకు 15 మందిని అరెస్ట్ చేశామని.. మొత్తం రూ.128.79 కోట్లు సీజ్ చేశామని వెల్లడించింది. మనీశ్ సిసోడియా, సంజయ్ సింగ్, విజయ్ నాయర్‌తో పాటు పలువురు అరెస్ట్ అయిన వారిలో ఉన్నారని వివరించింది. ఈ నెల 23 వరకు కవితకు న్యాయస్థానం రిమాండ్ విధించిందని ఇడి పేర్కొంది. ఢిల్లీ ప్రత్యేక కోర్టు కవితను ఏడు రోజుల కస్టడీకి అనుమతించిందని ఆ ప్రకటనలో స్పష్టం చేసింది. ఈ నెల 23వ తేదీ వరకు కవిత ఇడి కస్టడీలో ఉంటుందని వెల్లడించింది. కవిత ఇంట్లో ఈ నెల 15న సోదాలు నిర్వహించామని, ఆ సమయంలో కవిత బంధువులు ఆటంకం కలిగించారని ఆ ప్రకటనలో వెల్లడించింది. ఆప్ లీడర్లతో కలిసి కవిత అక్రమాలకు పాల్పడినట్లు తేలిందని ఇడి స్పష్టం చేసింది. రూ.100 కోట్ల మొత్తాన్ని ఆప్ నాయకులకు చేర్చడంలో కవిత కీలక పాత్ర పోషించారని ప్రకటనలో వెల్లడి చేసింది.

**కెటిఆర్, హరీష్ రావు ములాఖత్**

బిఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు సోమవారం సాయంత్రం ఇడి కార్యాలయానికి వెళ్లారు. ములాఖత్‌లో భాగంగా వీరిద్దరు కవితను ఇడి కేంద్ర కార్యాలయంలో కలిశారు. కవితను ప్రతిరోజు సాయంత్రం 6 గంటల నుంచి 7 గంటల వరకు కలిసేందుకు కోర్టు అనుమతించింది. మరోవైపు కవితతో ములాఖత్ కోసం భర్త అనిల్ రాలేదు. ఆయనకూ ఇడి నోటీసులు జారీ చేసింది. తాను విచారణకు హాజరు కాలేనని ఇడికి లేఖ రాశారు. పది రోజుల వరకు ఇడి కార్యాలయానికి రాలేనని లేఖలో పేర్కొన్నట్లుగా సమాచారం. అందుబాటులో ఉండి ఇడి విచారణక హాజరు కాలేదన్న అభిప్రాయం వస్తుందనే ఆయన ములాఖత్‌కు దూరంగా ఉన్నట్లుగా భావిస్తున్నారు.

**ఇడిపై సుప్రీంకోర్టులో కవిత పిటిషన్**

దర్యాప్తు సంస్థ ఇడిపై చర్యలు తీసుకోవాలంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ ఎంఎల్‌సి కవిత దాఖలు చేశారు. సుప్రీం కోర్టులో ఢిల్లీ లిక్కర్ కేసుకి సంబంధించి విచారణ జరుగుతుండగానే, అదే కేసులో తనను అరెస్ట చేశారని ఆమె ప్రస్తావించారు.

# నా మాటలను మోడీ వక్రీకరిస్తున్నారు

### : రాహుల్ గాంధీ



న్యూఢిల్లీ: శక్తిపై తాను చేసిన వ్యాఖ్యలను ప్రధాని నరేంద్ర మోడీ వక్రీకరిస్తున్నారని కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ ఆరోపించారు. ముంబైలో ఆదివారం జరిగిన ఒక ర్యాలీలో శక్తిపై పోరాడాలంటూ తాను ఇచ్చిన పిలుపును ప్రధాని మోడీ వక్రీకరిస్తున్నారని సోమవారం రాహుల్ వివరణ ఇచ్చారు. తాను మతానికి సంబంధించిన శక్తి గురించి మాట్లాడలేదని, అధర్మం, అసత్యం, అవినీతికి సంబంధించిన శక్తి గురించే చెప్పానని రాహుల్ తెలిపారు. తాను మాట్లాడింది ప్రధాని మోడీ వేసుకున్న ముసుగుపై పోరాటం సాగించాలని తాను చెప్పానని ఆయన వివరించారు. తన మాటలు మోడీకి రుచించవని, తాను నిజాలు మాట్లాడుతున్నానని ఆయనకు తెలుసునని, అందుకే తన మాటలకు పెడర్థాలు తీయడానికి ఆయన ప్రయత్నిస్తుంటారని రాహుల్ ఆరోపించారు. తాను ప్రస్తావించిన శక్తికి మోడీ ఓ ముసుగని, తాము దానిపైనే పోరాడుతున్నామని ఆయన తెలిపారు. ఆ శక్తే నేడు భారతదేశ గొంతును, భారతదేశ వ్యవస్థలను, సిబిఐ, ఐటి, ఎన్నికల కమిషన్, మీడియా, భారతీయ పరిశ్రమ, దేశానికి చెందిన మొత్తం రాజ్యాంగ స్వరూపాన్ని తన కంబంధ హస్తాలలో బంధించుకుందని రాహుల్ ఆరోపించారు. అదే శక్తిని ఉపయోగించి ప్రధాని నరేంద్ర మోడీ భారతీయ బ్యాంకులకు చెందిన వేలాది కోట్ల రూపాయల రుణాలను మాఫీ చేశారని, కాని కొన్ని వేల రూపాయల రుణాన్ని తిరిగి చెల్లించలేని భారతీయ రైతు ఆత్మహత్య చేసుకుంటున్నాడని సామాజిక మాధ్యమం ఎక్స్ వేదికగా రాహుల్ తెలిపారు. అదే శక్తి భారతీయ క్రిడలలో, విమానాశ్రయాలను అప్పగించేసిందని, కాని భారతదేశ యువజనులకు మాత్రం వారి ధైర్యాన్ని దెబ్బతీసే అగ్నివీర్‌ను బహుమతిగా ఇచ్చిందని ఆయన వ్యాఖ్యానించారు.


### 6 రాష్ట్రాల్లో హోంశాఖ అధికారులపై

# ఇసి వేటు

న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలలో అన్ని రాజకీయ పార్టీలకు సమాన అవకాశాలు కల్పించేందుకు తీసుకునే చర్యలలో భాగంగా గుజరాత్, ఉత్తర్ ప్రదేశ్, బీహార్, జార?ండ్, హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాలలో హోం కార్యదర్శులను తొలగించాలని, ఎన్నికల కమిషన్ సోమవారం ఆదేశాలు జారీచేసింది. పశ్చిమ బెంగాల్ పోలీసు డైరెక్టర్ జనరల్‌ను కూడా తొలగించాలని ఇసి ఆదేశించింది. అంతేగాక మిజోరం, హిమాచల్ ప్రదేశ్‌లోని సాధారణ పరిపాలనా శాఖల(జిఎడి)కు చెందిన కార్యదర్శులను కూడా తొలగిస్తూ ఉదేశాలు ఇసి ఆదేశాలు జారీచేసింది. ఈ నెల 16న(శనివారం) లోక్‌సభ, నాలుగు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రకటించిన సిఇసి రాజీవ్ కుమార్ బృమన్‌ముంబై మున్సిపల్ కమిషనర్ ఇక్బాల్ సింగ్ ఛాహల్, అదనపు కమిషనర్లు, డిప్యూటీ కమిషనర్లను కూడా తొలగిస్తూ ఉత్తర్వులు జారీచేశారు. మూడేళ్ల పదవీకాలాన్ని పూర్తి చేసుకున్న లేదా తమ సొంత జిల్లాలలో పనిచేస్తున్న ఎన్నికల సంబంధిత విధులను నిర్వర్తిస్తున్న అధికారులందరినీ బదిలీ చేయాలని అన్ని రాష్ట్రాల ప్రభుత్వాలను కమిషన్ ఆదేశించింది. కొన్ని మున్సిపల్ కమిషనర్లు, కొందరు అదనపు, డిప్యూటీ మున్సిపల్ కమిషనర్లకు సంబంధించి మహారాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాలను అమలు చేయలేదు.


### డీఎంకేతో కాంగ్రెస్ సీట్ల...

# ఒప్పందం



చెన్నై: తమిళనాడులో ఎట్టకేలకు డీఎంకే, కాంగ్రెస్ మధ్య లోక్‌సభ ఎన్నికల కోసం సీట్ల ఒప్పందం కొలిక్కి వచ్చింది. ఈ నేపథ్యంలో మొత్తం 39 స్థానాల్లో కాంగ్రెస్ 9 నియోజక వర్గాల్లో పోటీ చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నారు. అయితే ఆదివారం ముంబైలో ముఖ్యమంత్రి స్టాలిన్, రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేల మధ్య జరిగిన భేటీలో ఈ నిర్ణయం తీసుకున్నారు. కాంగ్రెస్ పోటీ చేసే స్థానాల్లో విరుదునగర్, శివగంగై, తిరునల్వేలి, కన్యాకుమారి, మైలాడుతులై, కరూర్, కృష్ణగిరి, తిరువళ్లూరు, కడలూరు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీ పుదుచ్చేరి లోక్‌సభ నియోజకవర్గంలో కూడా పోటీ చేయనుంది. గత ఎన్నికల్లో కాంగ్రెస్ 9 స్థానాల్లో పోటీ చేసి 8 స్థానాలను కైవసం చేసుకుంది. కాంగ్రెస్, డిఎంకె పార్టీలు ఇప్పటికే ఇండియా కూటమిలో భాగంగా ఉన్నాయి.

# దానంపై అనర్హత వేటు వేయాలి: కౌశిక్ రెడ్డి



**హైదరాబాద్ మార్చి, 18 :** శాసన సభ స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎల బృందం కలిసింది. కాంగ్రెస్‌లో చేరిన బిఆర్‌ఎస్ ఎంఎల్‌ఎ దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని విజ్ఞప్తి చేశారు. దానం నాగేందర్‌పై అనర్హత వేటు వేయాలని సభాపతిని కోరామని ఎంఎల్‌ఎ కౌశిక్ రెడ్డి తెలిపారు. దానంపై చర్యలు తీసుకుంటామని సభాపతికి హామీ ఇచ్చారన్నారు. పార్టీ మారిన ఎంఎల్‌ఎ అనర్హత వేటుపై మూడు నెలల్లో నిర్ణయం తీసుకోవాలని కౌశిక్ డిమాండ్ చేశారు. మూడు నెలల్లో దానం నాగేందర్‌పై అనర్హత వేటు పడుతుందని, తాము ఇంకా గేట్లు తీయలేదని, తాము గేట్లు తీస్తే కాంగ్రెస్ నాయకులు భూస్థాపితం అవుతారని ఎద్దేవా చేశారు.

ఒక పార్టీలో గెలిచి మరొక పార్టీలో చేరిన వారిని రాళ్లతో కొట్టాలని గతంలో రేవంత్ రెడ్డి అన్న విషయాన్ని ఈ సందర్భంగా కౌశిక్ రెడ్డి గుర్తు చేశారు. మరి ఇప్పుడు బిఆర్‌ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన వారిని రాళ్లతో కొడతారా? అని ప్రశ్నించారు. దానంను బీడీలు అమ్ముకునే వారని రేవంత్ అన్నారని.. మరి అలాంటి వ్యక్తిని ఎందుకు చేర్చుకున్నారని ప్రశ్నించారు.

# కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నికకు ఏర్పాట్లు పూర్తి: వికాస్ రాజ్



కంటోన్మెంట్ అసెంబ్లీ ఎన్నిక కోసం ఏర్పాట్లు పూర్తి చేశామని రాష్ట్ర ఎన్నికల అధికారి వికాస్ రాజ్ చెప్పారు. అసెంబ్లీ ఉప ఎన్నికతోపాటు లోక్ సభ ఎన్నికల షెడ్యూల్ వచ్చిన క్రమంలో వికాస్ రాజ్ బిఆర్కే భవన్ లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల కోసం పకడ్బందీ ఏర్పాట్లు చేశామని తెలిపారు. మొత్తం లక్షా 80వేల మంది సిబ్బంది అవసరం ఉందన్నారు. రాష్ట్రంలో 90వేల పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని.. ఎన్నికల సిబ్బందికి ఇప్పటికే ట్రైనింగ్ ఇచ్చామని చెప్పారు.

85ఏళ్లు దాటిన వాళ్లు ఇంటి నుంచే ఓటు వేయొచ్చని తెలిపారు. ఇంటి దగ్గర ఓటింగ్ కోసం ఏప్రిల్ 22వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. రాష్ట్రంలో మొత్తం 1.85లక్షల మంది వృద్ధులు ఉన్నారని తెలిపారు. గతేడాది 2.09లక్షల మంది పోస్టల్ ఓట్లు వేసినట్లు వికాస్ రాజ్ వెల్లడించారు.

### గవర్నర్ పదవికి...

# తమిళిసై రాజీనామా



**హైదరాబాద్ మార్చి, 18 :** గవర్నర్ పదవికి తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారు. తన రాజీనామా లేఖను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు పంపించారు. పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి కూడా రాజీనామా చేశారు. కాగా, లోక్‌సభ ఎన్నికల్లో తమిళనాడు నుంచి పోటీ చేస్తారని తెలుస్తున్నది. చెన్నై సెంట్రల్ లేదా తూత్తుకూడి నుంచి బీజేపీ టికెట్ ఇవ్వనున్నట్లు సమాచారం. 2014 నుంచి 2019, సెప్టెంబర్ వరకు తమిళనాడు బీజేపీ అధ్యక్షురాలిగా పనిచేసిన విషయం తెలిసిందే. అయితే గతకొంత కాలంగా తమిళిసై ప్రత్యక్ష రాజకీయాల్లో వస్తున్నారని ప్రచారం జరుగుతున్నది. 2019 సెప్టెంబర్ 8న తెలంగాణకు గవర్నర్‌గా తమిళిసై నియమితులయ్యారు. దీంతో ఈ పదవిని నిర్వహించిన తొలి మహిళగా నిలిచారు. ఆతర్వాత పుదుచ్చేరి ఇంచార్జ్ లెఫ్టినెంట్ గవర్నర్‌గా కూడా అదనపు బాధ్యతలు చేపట్టారు. కాగా, తమిళిసై సౌందర రాజన్ 20 ఏళ్లకు పైగా రాజకీయాల్లో చురుకుగా ఉన్నారు. బీజేపీలో ఆమె క్రియాశీలకంగా పనిచేశారు. 2019 పార్లమెంట్ ఎన్నికల్లో దక్షిణ చెన్నై పార్లమెంట్ స్థానం నుంచి ఆమె పోటీ చేసి ఓడిపోయారు. 2011లో వెలచ్చేరి, 2016లో విరుగంపాక్కం అసెంబ్లీ నియోజకవర్గాల్లో పోటీ చేశారు.

### శక్తిని మీరు నాశనం చేస్తే...

# మేము పూజిస్తాం



**న్యూఢిల్లీ మార్చి, 18 :** కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన శక్తి వ్యాఖ్యలపై ప్రధాని నరేంద్ర మోడీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దాన్ని నాశనం చేయడానికి ఇండియా కూటమి ప్రయత్నిస్తోందని ఆయన ఆరోపించారు. కర్నాటకలోని శివమొగ్గలో సోమవారం ఒక బహిరంగ సభలో ప్రధాని ప్రసంగిస్తూ & శక్తిని నాశనం చేస్తామంటూ ఇండియా కూటమి నిన్న(ఆదివారం) ముంబైలోని శివాజీ మైదానంలో ప్రకటించింది. శక్తిని నాశనం చేయడం వారి వాంఛ అయితే శక్తిని పూజించడం మా సంకల్పం అని స్పష్టం చేశారు. శివాజీ పార్కు నుంచి శక్తిని అంతం చేస్తామని వచ్చిన ప్రకటనను తాను విన్నప్పుడు బాల్ థాకరే ఆత్మ ఎంత క్షోభిస్తుందోనని తాను బాధపడ్డానని మోడీ అన్నారు. జై భవాని, జై శివాజీ అనే మంత్రంతో ప్రతి చిన్నారి పెరిగిన శివాజీ పార్కు నుంచి శక్తిని అందం చేస్తామన్న ప్రకటన వెలువడడం పట్ల ప్రధాని విచారం వ్యక్తం చేశారు.

## సంపాదకీయం

# అజరామరాలు ఉషశ్రీ పురాణ వ్యాఖ్యానాలు

తెలుగు వారికి పరిచయం అక్కర్లేని పేరు ఉషశ్రీ. తెలుగునాట ప్రఖ్యాతి గాంచిన రేడియో వ్యాఖ్యాతగా, సాహిత్య రచయితగా, తమ రామాయణ భారత ప్రవచనాల ద్వారా తెలుగుసీమలో ఉషశ్రీ అందరికీ సుపరిచితులు. అప్పట్లో ఆయన గొంతుని, మాట సరళిని గుర్తు పట్టలేని తెలుగు శ్రోతలు లేరంటే అది అతిశయోక్తి కానేకాదు. ధర్మ సందేహాలు అనే పదబంధం వినబడితే ఉషశ్రీ గుర్తుకు రాక మానరు. ఆకాశవాణి ద్వారా ఆ కార్యక్రమాన్ని అంతగా ప్రాచుర్యం గావించారు ఉషశ్రీ.పురాణ ప్రవచనంలోనే కాక ప్రత్యక్ష వ్యాఖ్యానాల లోనూ తెలుగు శ్రోతలపై చెరగని ముద్ర వేసిన 'గళగంధర్వుడు' ఉషశ్రీ. తెలుగు దేశంలో రేడియో స్వర్ణయుగ వైభవాన్ని శిఖరస్థాయికి చేర్చిన దిగ్గంతులలో అగ్ర తాంబూలం ఆయనదే అనడం అతిశయోక్తికాదు. ఉషశ్రీ (మార్చి 16, 1928 – సెప్టెంబరు 7, 1990) అసలు పేరు పురాణపండ సూర్యప్రకాశ దీక్షితులు. ఈయన పశ్చిమ గోదావరి జిల్లా కాకరపర్రు అగ్రహారంలో 1928 (ప్రభవ తెలుగు సంవత్సరం) సంవత్సరం మార్చి 16 (ఫాల్గుణ బహుళ త్రయోదశి) న జన్మించారు. తండ్రి ఆయుర్వేద వైద్యులు పురాణపండ రామూర్తి, తల్లి కాశీ అన్నపూర్ణ. వారికి నలుగురు సంతానం. డాక్టర్ గాయత్రి, పద్మావతి, వైజయంతి, కళ్యాణి. జాతీయోద్యమ సమయంలో కాకినాడలో కాంగ్రెస్ పార్టీకి ప్రతినిధిగా పని చేశారు. ఉభయ గోదావరి జిల్లాల్లో అనేక వేదికల ద్వారా రామాయణం, మహాభారతం మహాభాగవతం ప్రవచనం చేశారు. ఆకాశవాణిలో పని చేస్తున్నప్పుడు భారత, రామాయణ, భాగవతాలను ప్రతి వారం సీరియల్‌గా చెపుతూ, అశేష తెలుగు శ్రోతలను ఉర్రూత లూగించారు. పురాణాలను పుక్కిట పట్టిన సాహితీ ద్రష్ట. రామాయణ భారతాలు పనికిమాలిన గ్రంథాలు అని నిరసించే హేతు వాదులనూ, అవి పరమ పవిత్రమయిన మత గ్రంథాలు అని గుడ్డిగా ఆరాధించే చాందసులను ఇద్దరినీ సమానంగా నిందించి, ఈ రామాయణ భారతాలు మానవజాతి సర్వకాలాల లోనూ సుఖశాంతులతో మనుగడ సాధించడానికి అవసరమయిన విశేషాలను అందించే గ్రంథాలు మాత్రమే అనీ, అందుచేతనే ఇవి ఇన్నివేల సంవత్సరాలు జీవించ గలిగాయనీ ఉషశ్రీ స్పష్టం చేశారు. రేడియోలో ఉషశ్రీగా పేరొందక ముందు కవిత్వం, గేయాలు, యక్షగానాలు, ఎన్నో కథలు, నవలికలు రాసారు. ఎమెస్కో వారు కూడా ఎన్నో ప్రచురించారు. రేడియోలో వార్తలు కూడా చెప్పేవారు. రేడియో నాటకాలు రాసేవారు. రేడియో నాటకాల్లో పాల్గొనేవారు. 1973 లో రేడియోలో భారత ప్రవచనం ప్రారంభించాడు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. అప్పట్లో, దూరదర్శన్ లేదు. ఉషశ్రీ పురాణ ప్రవచనాలు వారానికి ఒకసారి ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు వచ్చేది. ఆయన ఉచ్ఛారణ ఎంత గంభీరమో, రచనా శైలి కూడా అంతటి నారికేళపాకంగా ఉండేది. శ్రోతలు రేడియోల ముందు నుండి కదలక ఉండేవారు. భగవద్గీతను, సుందరాకాండను పండిత పామరులను అలరించేలా, అందరికీ అర్థమయ్యేలా చేశారాయన. ధర్మసందేహాల కార్యక్రమం రేడియోలో వస్తూంటే పండిత పామరులనే బేధాల్లేకుండా రేడియోకి అతుక్కుని పోయేవారు. అయన కార్యక్రమం ప్రారంభం అయినంటే, రిక్షా కార్మికులు మొదలుకొని, రోడ్లపై నడిపేవారు కూడా ఆగి, రేడియో ఉన్న షాపు వద్ద విని వెళ్ళేవారు. రోడ్లపై జనసంచారం ఉండేది కాదు. నేటి క్రికెట్ మాచ్ కి మించిన ప్రజాదరణ పొందిన కార్యక్రమం అది. మొదట శనివారం నాడు పది నిమిషాల కార్యక్రమంగా మొదలై తరువాత శ్రోతల కోరికపై అరగంట, ఆ తర్వాత ఆదివారం మధ్యాహ్నం 12 గంటలకు మార్చక తప్పలేదు. ఉషశ్రీ వాణి, ప్రత్యేకమైన బాణీ శ్రోతల్ని యెంతగా ఉర్రూత లూగించేవంటే వ్యాసపీఠం ప్రసారాల్ని నిలిపి వేసినప్పుడు రెడియో స్టషన్ యెదుట ధర్నాలు కూడా జరిగేవి. ఉషశ్రీ స్వరానికి వున్న పాపులారిటీకి అది మచ్చు తునక. దీన్ని బట్టి ఆయన కార్యక్రమాలు శ్రోతలను ఎంతగా ప్రభావితం చేశాయో స్పష్టం అవుతున్నది. 1979 లో పి.వి.ఆర్.కె ప్రసాద్ తిరుమల తిరుపతి దేవస్థానం కార్యనిర్వహణాధికారిగా ఉన్నపుడు ఉషశ్రీ చేత భాగవతం రాయించి పాతికవేల ప్రతులు ముద్రింప జేసి అతి తక్కువ ధరలో భక్తులకు అందించారు. అయితే ఆయన రెండున్నర రూపాయలకు విక్రయించే చర్యలు గైకొనగా, తర్వాత వచ్చిన అధికారులు తొమ్మిది రూపాయలకు పెంచారు. ఆయన తనకు మాత్రమే తెల్సి ఇంకెవ్వరికీ చెప్పకుండా చేసిన సాయాలు, దానాలెన్నో. మానవ విలువలు, సంబంధాలకు ఎంతో విలువ నిచ్చేవారు. 1986–90ల మధ్య ఆంధ్రజ్యోతి, స్వాతి వారపత్రికలలో ఉషశ్రీ పాఠకుల ధర్మసందేహాలకు సమాధానాలు కార్యక్రమం నిర్వహించారు. వీరకాకాని అంతిమ యాత్ర, భారత మాజీ రాష్ట్రపతి ఫక్రుద్దీన్ అలీ అహ్మద్ ప్రారంభించిన రాజమండ్రి – కొవ్వూరు మధ్య గోదావరి నదిపై నిర్మించిన రోడ్ – కమ్ రైలు వంతెన ప్రారంభోత్సవం, భద్రాద్రి రామయ్య కల్యాణం, కృష్ణా పుష్కరాల సందర్భంగా తొలి ప్రత్యక్ష వ్యాఖ్యానం లాల్ బహదూర్ శాస్త్రి హైదరాబాద్ పర్యటన సందర్భంగా చేసిన ప్రత్యక్ష వ్యాఖ్యానం, తదితరాలు ఆయన వాగ్ధాటి, సమయస్ఫూర్తి, విషయ పరిజ్ఞానం, సమయోచిత సందర్భానుసార పద ప్రయోగ ప్రతిభకు నిదర్శనంగా నిలిచాయి.

# ఎన్నికల సమయంలో బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలి: మేడ్చల్ మల్కాజ్గిరి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం





**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త):** లోకసభ ఎన్నికల సమయంలో బ్యాంకర్లు జాగ్రత్తగా వ్యవహరించాలని బ్యాంకర్ల సమావేశంలో మల్కాజిగిరి –07 పార్లమెంట్ నియోజకవర్గం రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ గౌతమ్ అన్నారు. సోమవారం జిల్లా కలెక్టరేట్లోని వి సి హాల్ లో ఎన్నికల వ్యయమానిటరింగ్ సమావేశాన్ని బ్యాంకర్లతో నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకర్లకు, బ్యాంకు ఖాతాదారులకు ఎన్నికల సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు నిర్దేశించారు. నగదు రవాణా సమయంలో అవసరమైన మేరకు క్యు ఆర్ కోడ్ ను తప్పని సరిగా చూపించాలని కలెక్టర్ అన్నారు. నగదు లావాదేవీలు, రవాణ చేసేటప్పుడు తగిన ఆధారాలతో జరగాలని నిర్దేశించారు. అలాగే యాభై వేల రూపాయల కంటే ఎక్కువ ఉన్నట్లయితే అందుకు తగిన రుజువులు, ధ్రువీకరణ పత్రం జతచేయాల్సిందిగా సూచించారు. ఈ విషయంలో ఎలాంటి అనుమానాస్పద లావాదేవీలు ఉంటే రోజువారీగా నివేదిక సంబంధిత ఎల్డీఎమ్లకు అందచేయాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బ్యాంకర్లను ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ విజయేందర్రెడ్డి, జిల్లా రెవెన్యూ అధికారిణి హరిప్రియ, లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, జిల్లాలోని బ్యాంకర్లు, నోడల్ అధికారులు, ఎన్నికల అధికారులు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మీడియా సెంటర్ ను ప్రారంభించిన మేడ్చల్ మల్కాజిగిరి రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ గౌతం




**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** పార్లమెంట్ ఎన్నికలు వెలువడిన నేపథ్యములో మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా లోని మల్కాజిగిరి –07 పార్లమెంట్ నియోజకవర్గం ఎన్నికల అధికారి కలెక్టర్ గౌతమ్ మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ (ఎం సి ఎం సి), మీడియా సెంటర్ ను సోమవారం లాంఛనంగా ప్రారంభించారు. మీడియా కోసం అందుబాటులో ఉన్న సదుపాయాలను, ఎం సి ఎం సి పనితీరును సంబందించిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సంబందించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీడియా సెంటర్ ద్వారా ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా కు అందించాలని సూచించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు జిల్లా స్థాయిలో మీడియా సర్టిఫికేషన్ అండ్ మోనిటరింగ్ కమిటీ సోషల్ మీడియాలో వచ్చే పోస్టుల పై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. ఎన్నికలు పారదర్శకంగా నిష్పక్షపాతంగా నిర్వహించడానికి మీడియా సహకారం అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌర సంబంధాల అధికారి అరుంధతి, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ నాగాంజలి తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సమస్యను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

### - రాష్ట్ర సమాచార శాఖ భవన్ లో లేదా సెక్రటేరియట్ లో జర్నలిస్టుల సమావేశం నిర్వహించాలి - కంఠం సైదులు సీనియర్ జర్నలిస్ట్

హైదరాబాద్, మార్చి,18:

తెలంగాణ రాష్ట్రంలోని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని, వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు సీనియర్ జర్నలిస్ట్ కంఠం సైదులు. ఈ మేరకు సోమవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ముఖ్యమంత్రి జర్నలిస్టుల పట్ల చొరవ తీసుకోవడం చాలా గొప్ప పరిణామం అన్నారు. కానీ రాష్ట్రంలో జర్నలిస్టుల సమస్యలు పరిష్కరించేందుకు ఆయా సంస్థల స్టాఫ్ రిపోర్టర్లు, బ్యూరో లు, ఎడిటర్లు ఉన్నారు. ఒక్కొక్క సంస్థ నుంచి ఒక్కో ప్రతినిధిని పిలిచి, వారి సమక్షంలో మీడియా సమావేశం నిర్వహించి..మా జర్నలిస్టుల సమస్యను పరిష్కరించేందుకు కృషి చేయాలి అన్నారు. కానీ ఒక యూనియన్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించి, ఆ వేదిక నుండి అందరి జర్నలిస్టులకు న్యాయం జరుగుతుంది అనేది అబూత కల్పనగా పేర్కొన్నారు. అలాగే గత ప్రభుత్వం మాదిరిగా ఈ ప్రభుత్వం జర్నలిస్టుల పట్ల వివక్ష చూపకుండా,ఏ యూనియన్ తో గాని ఏ సొసైటీ తో కానీ సంబంధం లేకుండా.. ఏ ఒక్క వ్యక్తి ఆధ్వర్యంలో నిర్వహించకుండా... కేవలం ప్రజా ప్రభుత్వమైనా ఈ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆధ్వర్యంలో.. ఏర్పాటు చేసిన రాష్ట్ర సమాచార శాఖ మంత్రి, అలాగే ప్రెస్ అకాడమీ చైర్మన్, వారితో పాటు వివిధ పత్రికల ఎలక్ట్రానిక్ ప్రింట్ మీడియా సంస్థల ప్రతినిధుల మధ్యన అందరి సమక్షంలో ఈ సమావేశం నిర్వహిస్తే అందరం జర్నలిస్టులం సంతోష పడతామని ఆయన స్పష్టం చేశారు.ఆయా సంస్థలలో పనిచేస్తున్న జర్నలిస్టుల యొక్క ఆవేదనని విని మా సమస్యకు ప్రత్యక్షంగా ప్రభుత్వమే పరిష్కారం చూపాలి. కానీ ఏ వ్యక్తి ఏ యూనియన్ ఏ సొసైటీకి సంబంధం లేకుండా పరిష్కారం



చేయాలని కోరుతున్నట్లు తెలిపారు. అర్హులైన జర్నలిస్టులకు ఐడీ కార్డు, ప్రభుత్వం మంజూరు చేసిన మీడియా అక్రిడేషన్ కార్డులు ఉన్నాయని, వీటిలో ఏదో దానిని బెస్ చేసి,

దీనిని నాన్చుడు ధోరణి లేకుండా..గత ప్రభుత్వం మాదిరిగా కాకుండా..వీలైనంత త్వరగా ఈ ప్రభుత్వం మా సమస్యకు పరిష్కారం చూపాలని కోరారు. గతంలో ఎమ్మెల్యేల, మంత్రుల వద్ద పైరవీలు చేసుకొని ప్రభుత్వం నుండి లబ్ధి పొందిన వారి పట్ల ఎంక్వైరీ చేసి అందరికీ సమ న్యాయం చేయాలని అన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపిన తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘం

### - ఉస్మానియా యూనివర్సిటీ లో ముదిరాజ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







తార్నాక, మార్చి 18

ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో ముదిరాజ్ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ ఆత్మీయ సమ్మేళనంలో తెలంగాణలోని 33 జిల్లాల ముదిరాజ్ విద్యార్థులు ముదిరాజ్ సంఘం నాయకులు పాల్గొన్నారు. ముదిరాజులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసినందుకుగాను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఆంజనేయులు,ముదిరాజ్ నాయకుడు హైకోర్టు అడ్వకేట్ రామారావు మాట్లాడుతూ... జనాభా దామాషా ప్రకారం మేమేంతో మాకు మాకంత వాటా అన్ని రంగాల్లో కల్పించాలన్నారు.మత్స్యకారులకు రక్షణ చట్టం తీసుకురావాలి,అంతేకాకుండా ముదిరాజ్ విద్యార్థులకు హైదరాబాదులో హాస్టల్ వసతిని కల్పించాలి, బీసీ డీ నుండి బీసీఏకు రిజర్వేషన్ను అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమంలో తెలంగాణ ముదిరాజ్ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొర్వి బాలకృష్ణ ముదిరాజ్ , ప్రధాన కార్యదర్శులు ఉమేష్,జీడి భీమ్ సేన్ ముదిరాజ్, ప్రకాష్, వెంకటేష్, ప్రదీప్, శ్రీకాంత్, కిషన్,ఆంజనేయులు,వెంకట రాములు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణ లక్ష్మి లబ్ధిదారుల వద్ద డబ్బులు డిమాండ్ చేసినందుకు గాను జూనియర్ అసిస్టెంట్ను సస్పెండ్ చేసిన జిల్లా కలెక్టర్ గౌతం

**జిల్లా బ్యూరో మేడ్చల్ మల్కాజ్గిరి (గరుడ వార్త) :** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో కీసర ఎమ్మార్వో ఆఫీస్ లో కల్యాణ లక్ష్మి పథకంలో డబ్బులు అడిగిన విషయం పై సీఎం రేవంత్ రెడ్డి ప్రెస్ మీట్ లో లేవనెత్తిన అంశంపై మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కీసర ఆర్డీవో తో ఎంక్వయిరీ చేయించడం జరిగింది. అందులో భాగంగా ఏ రమేష్, జూనియర్ అసిస్టెంట్ డబ్బులు డిమాండ్ చేయడం జరిగిందని విచారణలో నిర్ధారణ అయినందున , ఏ.రమేష్, జూనియర్ అసిస్టెంట్ ను జిల్లా కలెక్టర్ సస్పెండ్ చేయడం జరిగింది. ఎ.రమేష్ గతంలో కామారెడ్డిలో వీఆర్ఏగా పనిచేశారు. వీఆర్ఏ నుండి జూనియర్ అసిస్టెంట్ గా కన్వర్ట్ చేసి కీసర ఎమ్మార్వో కార్యాలయానికి పోస్టింగ్ ఇవ్వడం జరిగింది.

# మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయి

### - భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి

### - ఆర్. తిరుమలై రామన్,ఏ ఐ వై ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి






**తార్నాక, మార్చి 18:** మానసిక దృఢత్వానికి క్రీడలు ఎంతగానో దోహదపడుతాయని, భగత్ సింగ్ స్ఫూర్తితో యువత దేశ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని అఖిల భారత యువజన సమాఖ్య (ఏ ఐ వై ఎఫ్) జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ పిలుపునిచ్చారు. ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా సమితి ఆధ్వర్యంలో భగత్ సింగ్ రాజ్ గురు, సుఖ్ దేవ్ ల 93వ వర్ధంతి ని పురస్కరించుకుని ఉస్మానియా విశ్వవిద్యాలయం లోని క్రికెట్ గ్రౌండ్లో ఏర్పాటు చేసిన భగత్ సింగ్ మెమోరియల్ టోర్నమెంట్ కు ఆయన ముఖ్య అతిధిగా హాజరయ్యారు. మొదటి రోజు పోటీలలో పాల్గొన్న క్రీడాకారులకు కరచాలనం చేసి అభినందించారు.ఈ సందర్భంగా ఏ ఐ వై ఎఫ్ జాతీయ ప్రధాన కార్యదర్శి ఆర్. తిరుమలై రామన్ మాట్లాడుతూ... క్రీడలు శరీర ఎదుగుదలకు,మానసిక స్థైర్య పెంపుదలకు ఉపయోగపడుతుందని వారు అన్నారు. భగత్ సింగ్ కు మన దేశం ఏమి చేసిందని ఆలోచించకుండా.... దేశానికి భగత్ సింగ్ చేసిన నిస్వార్ధం సేవలను గుర్తించాలని, తద్వారా భగత్ సింగ్ అడుగుజాడల్లో నేటి యువత నడిస్తే సామాజిక స్పృహ అలవర్చుకోవచ్చని వారు ఉద్ఘాటించారు.కానీ నేటి పాలకులు భగత్ సింగ్ చరిత్రను వక్రీకరించి గోబెల్స్ ప్రచారాన్ని ముమ్మరం చేస్తున్నారని, ఈ గోబెల్స్ ప్రచారాన్ని సైద్ధాంతిక అవగాహన కల్గిన నేటి యువత తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు. అదేవిధంగా పాలకులు క్రీడారంగాన్ని విస్మరిస్తున్నారని, క్రీడలకు సరైన నిధులను బడ్జెట్ లలో మంజూరు చేయడం లేదని ఆవేదన వ్యక్తంచేశారు. గ్రామీణ స్థాయి క్రీడలను ప్రోత్సహించాలని, క్రీడాకారులను గుర్తించి వారికి అన్ని రకాల సహకారం, గుర్తింపు ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. ధర్మేంద్ర, ఏ ఐ ఎస్ ఎఫ్ హైదరాబాద్ జిల్లా కార్యదర్శి గ్యారా నరేష్, ఏ ఐ వై ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు టి. సత్య ప్రసాద్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు, కార్యదర్శి ఆర్. బాలకృష్ణ, నెర్లకంటి శ్రీకాంత్,సీపీఐ హైదరాబాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు చెట్టుకింద శ్రీనివాస్, ఏ ఐ వై ఎఫ్ హైదరాబాద్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ షేక్ మహమూద్, నేతలు మాజీద్, కళ్యాణ్, అనిల్, మహేష్, లతో పాటు 10జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు.

# కార్పొరేషన్ పదవులలో బీసీలకు తీవ్ర అన్యాయం:బొల్లెపల్లి స్వామి గౌడ్

**తార్నాక, మార్చి 18:** కార్పొరేషన్ పదవులలో బీసీలకు చాలా తీవ్ర అన్యాయం జరిగిందని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బోలేపల్లి స్వామి గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ప్రాంగణంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కార్పొరేషన్ పదవులలో బీసీ, ఎస్సీ , ఎస్టీ, మైనారిటీ వర్గాలకు తీవ్ర అన్యాయం జరిగిందని 93 శాతం జనాభా ఉన్న మెజార్టీ వర్గాలకు 19 కార్పొరేషన్ పదవులా, 7 శాతం జనాభా ఉన్న ఆధిపత్య కులాల వారికి 18 కార్పోరేషన్ పదవులా అందులో ముఖ్యంగా 3 శాతం ఉన్న రెడ్డిలకు 12 కార్పొరేషన్ పదవులా ఇదెక్కడి సామాజిక న్యాయం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన అంటే సబ్బండ వర్గాల పాలన అనుకున్నాం కానీ ఇందిరమ్మ రాజ్యంలో ప్రజాపాలన అంటే రెడ్డిల పాలన అని మేము ఎప్పుడు అనుకోలేదు ఇప్పటికైనా ఒక ఒక కులానికి కొమ్ముగాయకుండా ప్రభుత్వ పదవులలో అన్ని వర్గాల వారిని భాగస్వామ్యం చేయాలని డిమాండ్ చేస్తున్నాం అని అన్నారు.ఈ కార్యక్రమంలో సురేష్ , పాండరి, లింగాల మహేష్, శ్రీకాంత్, పవన్, బద్రి ,కొండల్, నవీన్, సంతోష్, కిరణ్, జాని, రమేష్, ఆనంద్, రాజు, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరుగురు కాంగ్రెస్ రెబల్ ఎమ్మెల్యేలకు సుప్రీంలో ఎదురుదెబ్బ





న్యూఢిల్లీ: పార్టీ ఫిరాయింపు నిరోధక చట్టం కింద ఆరుగురు కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేస్తూ హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్ తీసుకున్న నిర్ణయంపై స్టే ఇవ్వడానికి సుప్రీంకోర్టు సోమవారం నిరాకరించింది. అనర్హత వేటుకు గురైన ఆరుగురు కాంగ్రెస్ ఎమ్మెల్యేలు సభ కార్యకలాపాలలో పాల్గొనడానికి జస్టిస్ సంజీవ్ ఖన్నా నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం అనుమతి నిరాకరించింది. అయితే కాంగ్రెస్ తిరుగుబాటు ఎమ్మెల్యేలు దాఖలు చేసిన పిటిషన్‌పై అసెంబ్లీ స్పీకర్‌కు ధర్మాసనం నోటీసు జారీచేసింది. ప్రధాన రిట్ పిటిషన్‌తోపాటు స్టే దరఖాస్తుపై స్పీకర్‌కు నోటీసు జారీచేసి మే 6న మొదలయ్యే వారంలో వీటిని లిస్టింగ్ చేయాలని జస్టిస్ దీపాంకర్ దత్తాతో కూడిన ధర్మాసనం ఆదేశించింది. నాలుగు వారాలలో తమ నోటీసుకు సమాధానం ఇవ్వాలని హిమాచల్ ప్రదేశ్ అసెంబ్లీ స్పీకర్‌ను ఆదేశించిన ధర్మాసనం ప్రతిస్పందన తెలియచేసేందుకు పిటిషనర్లకు ఒక వారం వ్యవధి ఇచ్చింది. ఆ ఆరు స్థానాలలో మళ్లీ ఎన్నికలు నిర్వహించే విషయమై తాము నిర్ణయం తీసుకుంటామని ధర్మాసనం తెలిపింది. అసెంబ్లీ కార్యకలాపాలలో పాల్గొనడానికి కాని, ఓటింగ్ చేయడానికి కాని తాము అనుమతించబోమని అనర్హత వేటుకు గురైన ఆరుగురు ఎమ్మెల్యేలకు ధర్మాసనం స్పష్టం చేసింది.

# సోనియాకు లోక్‌సభ ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం లేదా..?: శివరాజ్‌సింగ్ చౌహాన్



బీజేపీ సీనియర్ నేత, మధ్యప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై విమర్శలు గుప్పించారు. రాహుల్ గాంధీ భారత్ జోడో న్యాయ్ యాత్ర.. కాంగ్రెస్ తోడో, కాంగ్రెస్ చోడో యాత్రగా మారిందని ఎద్దేవా చేశారు. గత అనుభవాలు చూస్తే రాహుల్ గాంధీ యాత్రలు చేసిన ప్రతిచోట కాంగ్రెస్ ఓడిపోతున్నదని హేళనగా మాట్లాడారు. ఖరాహుల్ గాంధీ నిన్న ముంబైలో మరో విఫల యాత్రను ముగించారని శివరాజ్‌సింగ్ అన్నారు. రాహుల్ గాంధీ రెండు యాత్రలు చేశారని, ఆ రెండూ కాంగ్రెస్ తోడో, కాంగ్రెస్ చోడో యాత్రలుగా మారాయని వ్యాఖ్యానించారు. రాహుల్ గాంధీ ఉద్దేశపూర్వకంగానే కాంగ్రెస్‌కు అన్యాయం చేస్తున్నారని, రాహుల్ యాత్ర చేసినప్పుడల్లా కాంగ్రెస్ ఓటమిని ఎదుర్కొంటోందని సీనియర్ నేతలు ఆ పార్టీని వీడారని శివరాజ్ సింగ్ చౌహాన్ గుర్తుచేశారు. దేశ ప్రజల తరపున తాను నాలుగు ప్రశ్నలు అడుగుతున్నా సమాధానం చెప్పు అని రాహుల్ గాంధీని శివరాజ్ ప్రశ్నించారు. అయోధ్యలో శ్రీరాముని ప్రాణ ప్రతిష్ఠ వేడుకకు హాజరయ్యేందుకు వచ్చిన ఆహ్వానాన్ని ఎందుకు తిరస్కరించారో రాహుల్‌తో పాటు మల్లికార్జున్ ఖర్గే చెప్పగలరా..? అని అడిగారు. పశ్చిమబెంగాల్‌లో మహిళలపై జరుగుతున్న అఘాయిత్యాలపై కాంగ్రెస్ ఎందుకు మాట్లాడటం లేదని అన్నారు. ప్రధాని పదవిలో ఉన్న వ్యక్తిపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేయడం భారత సంస్కృతిలో లేదని, అది కాంగ్రెస్, ఇండియా కూటమి సంస్కృతిలో భాగమా అని శివరాజ్ ప్రశ్నించారు. ప్రస్తుత లోక్‌సభ ఎన్నికల్లో సోనియాగాంధీ ఎందుకు పోటీ చేయడం లేదని.. ప్రత్యక్ష ఎన్నికల్లో పోటీచేసే ధైర్యం ఆమెకు లేదా అని అడిగారు. ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ నేతలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదానికి గురైన విజయ్ ఆంటోనీ హీరోయిన్.. వెంటిలేటర్‌పై చికిత్స

ప్రముఖ తమిళ, మలయాళ నటి అరుంధతి నాయర్ రోడ్డు ప్రమాదానికి గురయ్యారు. మార్చి 14వ తేదీన ఓ యూట్యూబ్ ఛానల్‌కు ఇంటర్వ్యూ ఇచ్చిన అనంతరం సోదరుడితో కలిసి స్కూటీపై వెళ్తుండగా అతివేగంగా వచ్చిన కారు వీరు ప్రయాణిస్తున్న స్కూటీని బలంగా ఢీ కొట్టింది. ఈ ప్రమాదంలో అరుంధతి, ఆమె సోదరుడు తీవ్రంగా గాయపడ్డారు. ఇద్దరినీ తిరువనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. అయితే, ప్రమాదంలో తలకు బలమైన గాయం కావడంతో అరుంధతి ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉంది. ఈ విషయాన్ని నటి సోదరి తాజాగా వెల్లడించారు. ప్రస్తుతం అరుంధతి ప్రాణాలతో పోరాడుతోందని, వైద్యులు ఆమెకు వెంటిలేటర్‌పై చికిత్స అందిస్తున్నట్లు తెలిపింది. ఈ మేరకు ఇన్‌స్టా వేదికగా ఈ న్యూస్‌ను షేర్ చేసుకుంది. 'వార్తా పత్రికలు, టెలివిజన్ ఛానెల్స్‌లో వస్తున్న వార్తలపై స్పష్టత ఇవ్వాలని అనుకుంటున్నాను. మా సోదరి అరుంధతి నాయర్‌కు మూడు రోజుల క్రితం ప్రమాదం జరిగిన మాట వాస్తవమే. ఈ ప్రమాదంలో అరుంధతి తీవ్రంగా గాయపడింది. తిరువనంతపురంలోని అనంతపురి హాస్పిటల్‌లో ప్రాణాలతో పోరాడుతోంది. వైద్యులు ఆమెకు వెంటిలేటర్ పై చికిత్స అందిస్తున్నారు' అని వెల్లడించింది. ఈ విషయం తెలుసుకున్న నెటిజన్లు, అభిమానులు అరుంధతి త్వరగా కోలుకోవాలంటూ కామెంట్స్ చేస్తున్నారు.

# మహిమాన్వితుడు శ్రీ గురు రాఘవేంద్రుడు


పూజ్యాయ రాఘవేంద్రాయ
సత్యధర్మ రతాయచ
భజతాం కల్పవృక్షాయ
నమతాం కామధేనవే.

శ్రీ గురు రాఘవేంద్ర స్వామి (1595-1671) హిందూ మత ద్వైత సిద్ధాంతానికి సంబంధించిన ఒక ప్రముఖమైన గురువు. 16వ శతాబ్దంలో జీవించారు. ఆయన వైష్ణవాన్ని (విష్ణువుని కొలిచే సిద్ధాంతం) అనుసరించారు, మధ్వాచార్యులు బోధించిన ద్వైతాన్ని అవలంబించారు. ఆయనను శిష్యగణం ప్రహ్లాదుడి అవతారంగా భావిస్తారు. మంత్రాలయంలో వెలసిన శ్రీ రాఘవేంద్ర తీర్థులు భక్త కోటికి కష్టాలు కడ తేరుస్తూ మంత్రాలయం మహర్షిగా భక్తుల పూజలు అందు కుంటున్నారు. మంత్రాలయ ఋషి రాఘవేంద్రులు మానవ కళ్యాణం కోసం వెలిసిన మహిమాన్విత మహనీయుడు శ్రీరాయలు. భక్తులు రాఘవేంద్ర స్వామిని శ్రీరాయలు అని పిలుచు కుంటారు. తమిళ నాడు లోని కుంభకోణం మధ్వ మఠాన్ని 1624 నుండి 1636 వరకూ మఠాధిపతిగా పాలించి ఆపై ఉత్తరానికి యాత్రలు చేసారు. ఆయన శ్రీమూల రాముడి, శ్రీ పంచముఖ ముఖ్య ప్రాణదేవరు (పంచముఖ హనుమంతుడు) యొక్క పరమ భక్తులు. పంచ ముఖిలో తపస్సు చేశారు. పంచ ముఖ హనుమంతుణ్ణి దర్శించారు.(హనుమంతుని పంచముఖ దర్శనం శ్రీరామ చంద్రులు తర్వాత దర్శించినది శ్రీ రాఘవేంద్ర తీర్థులు మాత్రమే) మంత్రాలయంలో తన మఠాన్ని స్థాపించారు. అక్కడే జీవ సమాధి పొందారు. శ్రీ రామవేంద్ర తీర్థ స్వామి విలక్షణ ప్రతిభగల, అద్భుత మహిమలు నెఱపిన మహ నీయుడు. ఆయన తుంగ భద్ర తీరమునందు మంత్రాల యము అను ప్రదేశములో శ్రావణ బహుళ ద్వితీయ నాడు (క్రీ.శ.1671) బృందావనములో ప్రవేశించారు. ఆ దినాన్ని స్వామి ఆరాధనా దినంగా జరుపు కుంటారు. రాఘవేంద్ర తీర్థస్వామి అన్నది ఆ వ్యక్తి సన్యాసాశ్రమపు నామము. పూర్వాశ్రమంలో ఆయన పేరు వెంకట భట్టు. తండ్రి పేరు వీర కృష్ణ భట్టు. తల్లి పేరు గోపమ్మ, ఆ దంపతులకు అతను చివరి కొడుకు. తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి భక్తుడైన వెంకటభట్టు చాలా తెలివైన వాడు. సంస్కృతంలో, కావ్యములు వేదాలు, మీమాంస మున్నగునవి ఆయన మధురకు చెందిన శ్రీలక్ష్మీ నరసింహాచారి వద్ద చదువు కున్నారు. తాత శ్రీకృష్ణ దేవరాయల ఆస్థాన వైణికుడిగా వుండేవారు. వెంకట నాథుడి బాల్యం లోనే తల్లిదండ్రులు గతిం చారు. బావగారైన లక్ష్మీనారాయణ చేర దీశారు. బావ పెంపకంలోనే వెంకట నాథుడు సర్వశాస్త్ర పారంగతు డయ్యారు. విద్యాభ్యాసానంతరము సరస్వతి బాయిని వివాహం చేసుకుని, పేదరికం కారణంగా, తన కాపురాన్ని కుంభ కోణమునకు మార్చారు. అక్కడ శ్రీ మధ్వాచార మత గురువులలో ఒకరైన శ్రీ సుధీంద్ర తీర్థ స్వామి వారికి శిష్యుడయ్యారు. గురువు చెప్పగా శిష్యుడు వ్యాఖ్య వ్రాస్తూ ఉంటూ ఉండేవారు. ఒకనాడు ఒక ఘటం గురువుకే విడివడలేదు. ఆలోచించి రేపు చెబుతానని గురువు ఆనాటికి పాఠం చూపించారు. ఆ రాత్రి శిష్యుడు గురువుకు సందేహం వచ్చిన ఘట్టానికి సంబంధించిన వ్యాఖ్య తాను రచించి మరీ నిద్రపోయారు. మరునాడు గురువు శిష్యుని ఎంతగానో పొగడి, ఇతర శిష్యుల సమక్షంలో 'పరిమళ ఆచార్య అను బిరుదం ఇచ్చారు. కొన్నాళ్లకు శ్రీ సుధీంద్ర తీర్థ స్వామికి జబ్బు చేయగా, తనకు అవసాన కాలం సమీపించిన విషయం తెలుసుకుని, తన అనంతరం మధ్వ పీఠం నడవ డానికి వెంకట భట్టే తగిన వాడని నిర్ణయించారు. మంత్ర ముగ్ధులయి రోగ నిర్ముక్తులు అవుతూ ఉండడం వల్ల దానికి మంత్రాలయం అనే పేరు వచ్చింది. ఆ గ్రామాన్ని నవాబు సిద్ధి మస్సానెత్‌ఖాన్, స్వామికి (మద్రాస్ డిస్ట్రిక్ట్ గెజిటీర్ పునర్ముద్రణ 1916 చాప్టర్ 15 ఆదోని తాలూకా పేజీ 213) శ్రోత్రియంగా ఇచ్చారు. మద్రాసు గవర్నర్ థామస్ మన్రోకు రాఘవేంద స్వామి చూపిన అద్భుతాలు బళ్లారి జిల్లా గెజిటీర్‌లో చూడవచ్చు. అలా రాఘవేంద్రుల యశశ్చంద్రికలు దశదిశలా పాకాయి. వెంకన్న పంతులు విశేష ధనం వెచ్చించి అక్కడ స్వామి బృందావనానికి ఏర్పాట్లు చేసి గుళ్లు గోపురాలు కట్టించారు. రాఘవేంద్రస్వామి సంగీతంలో కూడా నిష్ణాతులే, ఆయన కాలంలో ఆయనో గొప్ప వైణికుడు కూడా. గురువు తరువాత మఠం బాధ్యత లు స్వీకరించి ఆపై దక్షిణ భారత దేశమంతా విజయం చేయటానికి వెళ్లి వచ్చి, మార్గంలో ఎన్నో అద్భుతాలను తన శిష్య బృందానికి చూపిస్తూ మధ్వప్రోక్త ద్వైత సిద్ధాంతానికి బాగా ప్రచారం చేసారు. అసమాన శేముషీ దురంధరుడైన రాఘవేంద్రు నికి టిప్పణాచార్య చక్రవర్తిగా బిరుదు లభించింది. వ్యాకరణ శాస్త్రం లో ఆయన ప్రజ్ఞా పాటవా లకు మెచ్చి మహా భాష్యకార బిరుదంతో సన్మానించారు. ఆయన స్వతంత్ర రచనల్లో జైమిని పూర్వ మీమాంస సూత్రాలకు రాసిన భాష్యం భట్ట సంగ్రహం భారతీయ తత్వశాస్త్రానికి అపు రూపమైన కానుక. వివిధ భాషలకు సులభంగా వ్యాఖ్యానాలు రచించి మధ్వ సిద్ధాంత ఔన్నత్యాన్ని ప్రతిపాదించారు. ఐతరేయోపనిషత్తు మినహా తొమ్మిది ప్రధాన ఉపనిషత్తులకు వ్యాఖ్యానాలు రచించారు. 1671 లో తన శిష్యబృందంతో రాబోయే 800 సంవత్సరాలు జీవించే ఉంటా నని చెప్పి మంత్రాలయంలో జీవ సమాధి పొందడానికి సంసిద్ధు డైనాడు. క్రీస్తుకు 1671 వ సంవత్సరం శ్రావణ బహుళ ద్వితీయ గురువారం నాడు శ్రీ రాఘవేంద్ర స్వామి బృందావనంలో ప్రవేశించారు. వేదమంత్ర పఠనం జరుగుతూ ఉండగా స్వామి అందులో కూర్చున్నారు. అక్కడ చేరిన వేలకొలది భక్తులు హరినామ కీర్తన సాగిస్తూ ఉండగా స్వామి నైమిత్తికాలు పూర్తి చేసుకుని శుచియై చేతిలో వీణను పట్టుకుని సమాధిలో ప్రవేశించారు. శ్వాసని నిలిపివేసి మనోలయం చేశారు. గండకీ నది నుంచి తెప్పించిన 1200 సాలిగ్రామాలతో బృందావన సమాధిని మూసి వేశారు. సమాధి గతుడైన తర్వాత ఆయన




చూపిన మహిమలు, చేసిన అద్భుతాలు కోకొల్లలు. 700 సంవత్సరాలు సూక్ష్మరూపంలో బృందావనంలో ఉండి తన భక్తులను అనుగ్రహి స్తానని ఆయన ప్రకటన చేశారు. శ్రీరాఘవేంద్రులు జ్ఞాన సంపన్నుడు, సిద్ధ పురుషుడు. మంత్రాలయం లోని బృందావన సన్నిధానంలో భక్తులు పొందే శాంతి సంతృప్తుల మాటల కందనివి. అలజడి, అశాంతి, ఆందోళనలతో నిండిన నేటి నాగరిక సమాజానికి అటువంటి సత్పురుషుల సాహి త్యం, సాన్నిహిత్యం, సాన్నిధ్యం ఎంతో అవసరం. అది నిరంతరం వెలిగే అఖండ జ్యోతి. బ్రతికి ఉండగా జరిపిన అద్భుత మహిమలు స్వామి బృందావనంలో ప్రవేశించాక కూడా చేస్తూ వచ్చారు. చేస్తూరావడం చేతనే మంత్రాల యంలో శ్రావణ బహుళ ద్వితీయ ఏటేట గొప్ప తీర్థదినమై వరలుతూ ఉంది. మధ్వమత స్థులేకాక లింగాయతులు మున్నగు భిన్న మతస్థులు కూడా ఈ తీర్థానికి విశేషంగా వస్తారు. తీర్థం మూడు రోజులు సాగుతుంది. స్వామి తీర్థంతో పాటు గ్రామదేవత సంబరం కూడా సాగుతోంది. మహిమాన్వితు లైన రాఘవేంద్ర స్వామి జయంతి వేడుకలు ఆరు రోజుల పాటు సంప్రదాయ రీతిలో నిర్వహించడం సాంప్రదాయం. 403వ పట్టాభిషేకం, మార్చి16వ తేదీ రాఘవేంద్ర స్వామి 429వ జన్మదినం సందర్భంగా మూల బృందావనానికి పంచా మృతం అభిషేకాలు, విశేష పూజలు నిర్వహించ నున్నారు.

# యురేనియం ఊబిలో నల్లమల అడవి



యురేనియం అనే మానవ వినాశనకారి నల్లమల అడవి ప్రాంతంలో విస్తారంగా ఉందని తేలడంతో యూసిఎల్ అనే ఒక కేంద్ర ప్రభుత్వ సంస్థ నల్లమలపై కన్నేసింది. యురేనియం వెలికితీత ముసుగులో ప్రజా ప్రతినిధులు, కాంట్రాక్టర్లు, వారితో పాటు లంచగొండి అవినీతి అధికారులు చేతులు కలిపి, స్వచ్ఛమైన ఎలాంటి కల్మషం లేని అడవి బిడ్డల బతుకుల్ని అంధకారంలోకి నెట్టి వేయగలిగే ఒక కుట్ర ఇప్పుడు నల్లమల అడవి ప్రాంతం మీద పగబట్టింది.. దక్షిణ భారతదేశంలో సముద్ర మట్టానికి దాదాపు 1,000 మీటర్ల ఎత్తులో ప్రకృతి వైపరీత్యాలకు నిర్మూలనకు ఒక పెట్టని కోటవలె దక్కన్ పీఠభూమిలో దాగివున్న తెలంగాణ రాష్ట్రంలో నల్లమల అడవి ప్రాంతం ఎన్నో రకాల వన్య ప్రాణులకు అటవీ ఉత్పత్తులకు వాటి మీద ఆధారపడి జీవిస్తున్న గిరిజనులకు ఒక ఆవాస ప్రాంతంగా ఉంటూ, పర్యాటకులకు కనువిందు చేసే ఒక సుందరవనమై వికసిస్తుంది. యురేనియంను ఒక ఖనిజం నుండి వెలికి తీయవచ్చు. ఈ యురేనియం ద్వారా రేడియోధార్మిక శక్తిని కనుగొన్నారు. వీటినుండి అసాధారణమైన శక్తి విడుదలై న్యూక్లియర్ ఎనర్జీ ఉత్పన్నం అవుతుంది. ఈ ఎనర్జీని అణుబాంబుల తయారికి, శాటిలైట్ లాంచింగ్ వెహికల్‌లో ఇందనంగా వాడతారు. 1950 దశకంలో అప్పటి ప్రధాని జవహర్లాల్ నెహ్రూ మన దేశంలో ఏడు యురేనియం బావులను, 22 న్యూక్లియర్ రియాక్టర్ల ఏర్పాటును ప్రతిపాదించగా 1967 సంవత్సరంలో జార?ండ్ రాష్ట్రంలోని జాదుగూడా అనే ప్రాంతంలో యురేనియం బావిని ప్రారంభించారు. ఈ బావి నుండి వెలుపడే వ్యర్థాల మూలంగా అక్కడ నివసిస్తున్న ప్రజలు అనేక రకాల అనారోగ్య పరిస్థితులకు గురికావడం తెలిసిన విషయమే. జాదుగుడా యురేనియం బావి మూసివేతకు అక్కడి ప్రజల ఆరోగ్య పరిస్థితులను కాపాడడం కోసం ఎన్నో రకాల ఎన్జీవో సంస్థలు సర్వే వివరాలను ప్రభుత్వాలకు విన్నవించాయి. ఎన్జీవోస్ ఇచ్చిన నివేదికలో వాస్తవాలు తెలుసుకోవడం కోసం అప్పటి ప్రభుత్వం బార్క్ శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో ఒక కమిటీని వేయడం జరిగింది. ఎన్జీవో సంస్థలు ఇచ్చిన నివేదిక యురేనియం తవ్వకాలకు పూర్తిగా విరుద్ధంగా ఉందంటూ కమిటీ తన రిపోర్టును ప్రభుత్వానికి అందజేయడం జరిగింది.

# అమరజీవి ఆత్మార్పణానికి మరో కోణం

అమరజీవి'గా ప్రాచుర్యం పొందిన పొట్టి శ్రీరాములు ఆమరణ దీక్ష చేసి, ఆత్మార్పణం చేసుకున్న నేపథ్యం గురించి భిన్నాభిప్రాయాలు ఉన్నాయి. ఆయన ఆమరణ నిరాహారదీక్ష ఆంధ్ర రాష్ట్ర ఏర్పాటు కోసమే అనే మిగుల ప్రచారంలో ఉన్నా, దాని వెనక మద్రాసు నగర అంశం ప్రధానమని కొందరి అభిప్రాయము. రాష్ట్ర ఏర్పాటు అనేది చాలా తీవ్రమైన రాజకీయ సమస్యగా మారిపోగా, అలాంటి రాజకీయ సమస్య కోసం శ్రీరాములు దీక్ష చేయటానికి ప్రధానంగా మద్రాసు నగర భవిష్యత్తే అని పలు వ్యాసాలను బట్టి మరో కోణానికి బలం చేకూరు తున్నది. మహాత్మా గాంధీతో వ్యక్తిత్వానికి ప్రభావితులై, ఉద్యోగం వదిలి దాదాపు రెండు దశాబ్దాలు శ్రీరాములు సన్నిహితంగా మెదిలారు. జాతిపిత అహింస సిద్ధాంతాన్ని విశ్వసించి, పలుమార్లు ఆచరించి.. విజయం సాధించారు. అదే మార్గంలో దీక్ష చేయాలని నిర్ణయించారు. అస్పృశ్యతకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న సందర్భంగా.. తనకు ఎదురవుతున్న సవాళ్లను తెలియజేస్తూ శ్రీరాములు రాసిన లేఖకు సమాధానంగా గాంధీజీ స్వదస్తూరితో ఇచ్చిన జవాబు... 'అన్ని విధాలుగా ప్రచారాన్ని కొనసాగించు. కానీ ఇప్పుడే దీక్ష వద్దు' అని గాంధీ పేర్కొన్నారు. వివిధ రాష్ట్రాల్లో సత్యాగ్రహ ఉద్యమాలు చేస్తూ జైలుకెళ్లిన శ్రీరాములు బీహారు వంటి రాష్ట్రాల్లో కూడా సేవలు చేశారు. అనంతరం నెల్లూరులో దళితులకు ఆలయ ప్రవేశం, అస్పృశ్యత నివారణ మొదలైన వాటికోసం ప్రచారం, నిరాహార దీక్షలు చేసి విజయం సాధించారు. ఆంధ్ర రాష్ట్రం కోసం చేసిన 58 రోజుల ఆమరణ దీక్షకు ముందు శ్రీరాములు ఐదు సార్లు నిరాహార దీక్షలు చేశారు. "మద్రాసును కేంద్ర పాలిత ప్రాంతం చేయాలి" అని 1952 సెప్టెంబర్ 15వ తేదీన శ్రీరాములు నెల్లూరు నుంచి భాగవతుల లక్ష్మీ నారాయణకు ఒక లేఖ రాశారు. అందులో.. "ఆంధ్ర రాష్ట్ర సమస్య అనేక మందికి, అనేక పార్టీలకు, అనేక అభిప్రాయాలకు, అనేక భావాలకు అనేక రకాలుగా పుట్టిల్లు అయ్యింది. ప్రతి ఒక్కరి స్వార్థమూ వేర్వేరుగా ఉంది. ప్రత్యక్ష ఆర్థిక లాభాలున్నాయి. కాబట్టి అందరూ పరమార్థ దృష్టితో ఆలోచిస్తే తప్ప ఏకాభిప్రాయానికి రాలేరు. అధికారంలో ఉన్న మహా నాయకుల దృష్టి మార్చాలంటే సామాన్యం కాదు. ఇందుకు ఒక్కటే మార్గం కనబడుతోంది. నిష్కామ దృష్టితో, ద్వేష రహితంగా, నిశ్చింతగా ప్రాణాలర్పించటమే. ఇక ఈ సమస్యను ఉపేక్షించటం పాపమని నిన్నే (1952 సెప్టెంబర్ 14) అనిపించింది". తర్వాత 15 రోజులకు భీమవరంలో స్వామి సీతారాంను శ్రీరాములు కలిసి, లక్ష్మీనారాయణకు రాసిన లేఖను, దానితోపాటు పంపించిన 'ఆంధ్ర రాష్ట్రం' అనే వ్యాసాన్ని చూపించారు. వాటిని పరిశీలించిన స్వామి సీతారాం అక్టోబర్ 2వ తేదీన శ్రీరాములుకు తన స్పందన తెలియజేస్తూ లేఖ రాశారు. దీక్ష చేయాలన్న శ్రీరాములు నిర్ణయాన్ని అభినందిస్తూనే.. "ప్రస్తుతానికి మద్రాసు నగర భవిష్యత్తును గూర్చి పట్టుబట్టడం ఉచితం కాదు" అని సూచించారు. కానీ, ఆయన సూచనను శ్రీరాములు అంగీకరించ లేదు. "మద్రాసు నగర భవిష్యత్తు నిర్ణయించే బాధ్యతను పండిట్ నెహ్రూకు అప్పగించటానికి వీలులేదు. మద్రాసు నగర పౌరులే ఆ నగరం భవిష్యత్తుని నిర్ణయించాలి. నా దీక్ష వలన మద్రాసు నగరంలోని తమిళ ప్రముఖుల్లో కొందరిలోనైనా హృదయ పరివర్తన ఏర్పడి.. మద్రాసు నగరాన్ని కేంద్ర పాలిత రాష్ట్రంగా ఏర్పరచడానికి వారు అంగీకరించగలరని నేను నమ్ముతున్నాను. ప్రజాభీష్టాన్ని అమలు జరపడమే పండిట్ నెహ్రూ వంతు" అని పేర్కొన్నారు. 1952 అక్టోబరు 19వ తేదీన తన దీక్ష ప్రారంభించడానికి ముందు పత్రికలకు శ్రీరాములు ఒక ప్రకటన విడుదల చేశారు. అందులో.. "మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం సాధించడానికి తీవ్రమైన కృషి జరగాలి" అని పేర్కొన్నారు. దీక్షకు ఐదు రోజుల ముందు మద్రాసు పౌరులకు చేసిన విజ్ఞప్తిలో ఆయన ఇలా పేర్కొన్నారు.. "ఆంధ్ర రాష్ట్రం ఏర్పాటు చేయాలని తగినంత ప్రచారం, ఆందోళన, లెక్కల సేకరణ మొదలైనవి ఇప్పటికే జరిగాయి. 1916లోనే ఆంధ్రోద్యమ ప్రచారం ముమ్మరం కావటంతో ప్రత్యేకాంధ్ర రాష్ట్ర స్థాపన సమస్య అందరి దృష్టినీ ఆకర్షించింది. దానివలన కలిగిన తక్షణ ఫలితం అనిబిసెంటు అధ్యక్షతన 1917 డిసెంబరులో కలకత్తాలో జరిగిన కాంగ్రెస్ మహాసభలో ప్రత్యేక ఆంధ్ర రాష్ట్ర కాంగ్రెసు సంఘాన్ని ఏర్పాటు చేయడం. 'ఆ రాష్ట్ర కాంగ్రెసు సంఘం మదరాసు నగరం మీద తక్కిన మదరాసు రాష్ట్ర కాంగ్రెసు సంఘంతో సమానంగా హక్కు కలిగి ఉంటుంది' అని ఒక తీర్మానం కూడా ఆ సందర్భంగా ఆమోదించబడింది."

ఆయనదీక్షను చేపట్టాక...విరమించడానికి రెండు షరతులు పేర్కొన్నారు. 1) మద్రాసు నగర భవిష్యత్తు విషయమై మద్రాసు పౌరుల్లో ఏకాభిప్రాయం ఏర్పడటం. 2) భారత ప్రభుత్వం రాజ్యాంగం లోని 3వ ఆర్టికల్ కింద ఆంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించటం. " పొట్టి శ్రీరాములు దీక్ష వెనుక లక్ష్యం గురించి ఆయన మేనల్లుడు ఎన్ఆర్ గుప్తా మాటల్లో.. "మద్రాసు ఉమ్మడి సొత్తుగా ఉండాలని ఆయన అనుకుంటూ వచ్చారు. మద్రాసు మన సొత్తు కావచ్చు. అయితే, వాళ్లు (తమిళులు) మనం చాలా కాలంగా కలసి ఉంటున్నాము. వేరేచోటకు వెళ్లి మట్టిలోను, ఇటుకల్లోను రూ. 15-20 కోట్లు ఎందుకు పోసు కోవాలి? ఇంత డబ్బు ఎందుకు వృధా చెయ్యాలి? త్వరగా రాష్ట్రం వస్తుందని ఉన్న హక్కు ఎవరైనా వదులు కుంటారా? అసలు ఆ మాటకు వస్తే మద్రాసుపై మనకు ఎక్కువ హక్కు ఉంది. ఇదంతా గుర్తించే ధార్ కమిటీ మద్రాసును ప్రత్యేక రాష్ట్రం చెయ్యాలని న్యాయంగా తీర్పు చెప్పింది.

# ఆకాశవాణి మేటి గాయకురాలు

శ్రీరంగం గోపాలరత్నం ఆకాశవాణి ద్వారా సమర్పిత భక్తిరంజని ద్వారా శ్రోతల హృదయాలలో సుస్థిర స్థానం సంపాదించుకున్న అలనాటి మేటి సంగీతజ్ఞులు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం (1939 - మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు మొదలైనవి ఆమె ఆల పించిన పాటల్లో ప్రాచుర్యం పొందినవి. 1992 లో ఆమెకు భారత ప్రభుత్వం నుండి పద్మశ్రీ పురస్కారం లభించింది. ఆమె 1939 సంవత్సరంలో విజయ నగరం జిల్లా పుష్పగిరిలో వరదా చార్యులు, సుభద్రమ్మ దంపతు లకు జన్మించారు. ఆమె 1956లో సంగీతంలో డిప్లొమా తీసు కున్నారు . తల్లికి మేనమామ అయిన అప్ప కొండమాచార్యులు రాసిన రెండు హరికథలను పాలకొల్లు సభలో తొమ్మిదేళ్ళ వయసులో గానం చేయడం ద్వారా ప్రదర్శనలను ప్రారంభించారు. కవిరాయని జోగారావు ఆమెకు ప్రధాన సంగీత గురువు. ద్వారం వెంకటస్వామి నాయుడు, శ్రీపాద పినాకపాణి వద్ద కూడా సంగీతాన్ని అభ్యసించారు. తొలిసారిగా విజయవాడ ఆకాశ వాణిలో 1957 సంవత్సరం నిలయ విద్వాంసురాలిగా చేరారు. అప్పటి నుండి రెండు దశాబ్దాల పాటు శాస్త్రీయ, లలిత సంగీత బాణీలతో శ్రోతలకు విందు చేశారు. ఎందరో ప్రముఖ సంగీత సాహిత్య ప్రముఖు లతో కలిసి ఆమె ఎన్నో కార్యక్రమా లను సమర్పించారు. ఆమె కంఠం నుంచి అలవోకగా జాలువారిన అన్నమయ్య పదాలు, క్షేత్రయ్య పదాలు, మీరా భజన గీతాలు శ్రోతల హృదయాలలో చెరగని ముద్రలు వేశాయి. భామా కలాపం యక్షగానం, నౌకా చరితం ఆమె ప్రతిభకు నిదర్శనాలుగా నిలిచా యి. ఆమెకు అత్యంత కీర్తిని తెచ్చినది సంగీత ప్రధానమైన రేడియో నాటకం మీరాబాయి. ఆల్ ఇండియా రేడియోలో భక్తిరంజని కార్యక్రమాల్లో ఆమె భాగస్వామ్యం ఎన్నదగినది. అన్నమా చార్య కీర్తనలకు బాణీలు సమకూర్చారు. శ్రీ వేంకటేశ్వర వైభవం చిత్రంలోని ఒక పిలుపులో పిలిచితే పలుకుతావటా పాట యావత్ ఆంధ్రదేశం వ్యాపించింది. ఈ గీతాన్ని రచించినది ఏడిద కామేశ్వర రావు. తిరుమల తిరుపతి దేవస్థానం 60లలో నిర్మించిన "శ్రీ వేంకటేశ్వర వైభవం" డాక్యుమెంటరీ చిత్రంలో ఈ పాటను ఉ పయోగించారు. ఈ పాటను మోహన (హిందూస్తానీ: భూపాలీ) రాగం, తిశ్రగతి తాళంలో ప్రముఖ కర్ణాటక, లలిత సంగీత గాయని కుమారి శ్రీరంగం గోపాల రత్నం గానం చేయగా అనూహ్య ప్రజా దరణ పొందింది. బికారి రాముడు చిత్రంలో ఆమె పాడిన నిదురమ్మా నిదురమ్మా గీతం బహుళ పాచుర్యం పొందింది. సుబ్బశాస్త్రి' (1966) సినిమాలోని శ్రీరంగంలోని ప్రసిద్ధ కన్నడ సినిమా పాట కృష్ణాన కొలలిన కరే... అయిదు దశాబ్దాల తర్వాత కూడా కర్ణాటక అంతటా ప్రసిద్ధి చెందింది. మ్యూజిక్ ఎకాడమీ మదరాసులో 1960 దశకంలో పలు మార్లు పాడారు. శ్రీరంగం శాస్త్రీయ సంగీతం పాడినా, లలిత సంగీతం పాడినా, భక్తి గేయం పాడినా, నాటక, నాటికల్లో పద్యం చదివినా ఏ పాటైనా చివరకు మంగళ హారతి పాడినా పూర్తిగా అంకితమై, మమే కమై న్యాయం చేకూర్చే వారు. మైసూరు, బెంగుళూరు, కలకత్తా, నాగపూరు, సేతూర్ (కేరళ) తదితర పట్టణాలలో బహు కచేరీలు చేశారు. తిరువ య్యారులో త్యాగ రాజోత్సవ ములో ... శ్యామ శాస్త్రులవారి గృహంలో కూర్చొని పాడినపుడూ ఓ రానుభూతి పొందానని చెపుతుండే వారు. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు. ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా, డీన్గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల - తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు. 1977లో హైదరాబాదు లోని తెలుగు విశ్వ విద్యాలయం ఆవిర్భావంతో లలిత కళా పీఠానికి ప్రత్యేక అధికారిణిగా నియమితు లయ్యారు. ఆమె గాన కోకిలగా, సంగీత కళానిధిగా, సంగీత రత్నగా గుర్తింపు పొందారు. ఆమె 1979 మరియు 1980 మధ్య విజయ నగరం మహారాజా ప్రభుత్వ సంగీత మరియు నృత్య కళాశాల ప్రిన్సి పాల్గా పనిచేశారు. 1992లో భారత ప్రభుత్వం ఆమెను 'పద్మశ్రీ' గౌరవంతో సత్కరించింది. గానకళా తపస్విని గోపాల రత్నం 1993 మార్చి 16న పరమ పదించారు. కర్ణాటక శాస్త్రీయ సంగీత సభల ద్వారా, భక్తిరంజని ద్వారా, రేడియో నాటకాల ద్వారా తెలుగు ప్రేక్షకులకు, శ్రోతలకు చిర పరిచితులు, విజయవాడ కేంద్రంలో దాదాపు 20 సంవత్సరాలు స్టాఫ్ ఆర్టిస్టుగా పని చేశారు. ఆ తర్వాత పదవీ విరమణ చేసి సికిందరా బాదు సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా పనిచేశారు. శ్రీరంగం గోపాలరత్నం (1939 - మార్చి 16, 1993) అలనాటి ఆకాశవాణిలో శాస్త్రీయ, లలిత సంగీత గాయకురాలు. కూచిపూడి, యక్షగాన, జావళి, యెంకి పాటలు పాడడంలో ఆమెది అందె వేసిన చేయి. కచేరీ జరుగుతుండగా ఉత్సాహం పట్టలేక 94 సంవత్సరాల సేకూర్ జమీందారు కంజీరా తీసికొని వాక చేరికి వాయించిన సందర్భం అనందభరితురాల్ని చేసిందని పదేపదే గుర్తు చేసుకుంటుండే వారు. ఆమె ఆకాశవాణి కళాకారిణిగా, హైదరాబాద్లోని ప్రభుత్వ సంగీత కళాశాల ప్రిన్సిపాల్గా, తెలుగు విశ్వవిద్యాలయంలో ప్రొఫెసర్గా, డీన్గా బాధ్యతలు నిర్వహించారు. 1969లో తిరుమల - తిరుపతి దేవస్థానం ఆస్థాన విద్వాంసు రాలిగా సేవలందించారు.

# కొంత మంది బానిసత్వంతో మరికొంత మందికి పరిశుభ్రత సాధించలేం.....



**ముంబయి :** పారిశుద్ధ్య కార్మికులకు సంబంధించిన ఒక కేసులో బాంబే హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. సంక్షేమ రాజ్యంలో కొంత మందిని బానిసత్వంలో నిమగం చేయడం ద్వారా మరికొంత మందికి పరిశుభ్రత సాధించలేమని పేర్కొంది. 580 మంది మున్సిపల్ కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా గుర్తించి, వారికి అన్ని ప్రయోజనాలు కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. ముంబయి మున్సివల్ విభాగంలో సుదీర్ఘకాలంగా పనిచేస్తోన్న 580 మంది తాత్కాలిక పారిశు ద్ధ్య కార్మికులను శాశ్వత ఉద్యోగులుగా పరిగణించాలని కోరుతూ అక్కడి వర్కర్స్ యూనియన్ కోర్టును ఆశ్రయించాయి. రోడ్లను ఊడ్చటం, చెత్త సేకరణ వంటి పనులు నిర్వర్తించే వీరికి శాశ్వత పోస్టులు సృష్టించాలంటూ ఇండస్ట్రియల్ ట్రైబ్యునల్ గతంలో తీర్పు ఇచ్చింది. ఈ తీర్పును మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ గ్రేటర్ ముంబయి హైకోర్టులో సవాలు చేసింది. ఈ పిటీషన్ను విచారిస్తూ జస్టిస్ మిలింద్ జాధవ్ ఏకసభ్య ధర్మాసనంపై వ్యాఖ్యలు చేసింది. 'స్వచ్ఛమైన వాతావరణనేది పౌరుల ప్రాథమిక హక్కు. కానీ కార్మికుల మానవ గౌరవాన్ని కాలరాయడం ద్వారా దాన్ని సాధించలేం' అని పేర్కొంటూ తీర్పు చెప్పింది. ట్రైబ్యునల్ ఇచ్చిన తీర్పును కొట్టివేయడమనేది 'న్యాయాన్ని అపహాస్యం' చేసినట్లే అవుతుందని కూడా స్పష్టం చేసింది. దీంతో నవంబర్ 2023లో ఇచ్చిన తీర్పు తాజాగా అందుబాటులోకి వచ్చింది.

# ఆహారం కోసం ఎదురుచూసేవారిపై,
## శరణార్థ శిబిరాలపై ఇజ్రాయిల్ దాడులు



**గాజా :** ఆకలి బాధతో ఆహారం కోసం ఎదురుచూస్తున్న వారిపై, శరణార్థ శిబిరాలపై ఇజ్రాయిల్ దారుణంగా దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో డజన్ల సంఖ్యలో మరణించగా, పెద్ద సంఖ్యలో గాయపడ్డారని అధకారులు తెలిపారు. సెంట్రల్ గాజాలోని బురేజి శరణార్థ శిబిరం, నుస్రత్ శరణార్థ శిబిరాలపై ఇజ్రాయిల్ బలగాలు జరిపిన దాడిలో 17మంది మరణించగా, పలువురు గాయపడ్డారు. మరోవైపు రాఫా నగరంలో ఆహారం కోసం యుఎన్ఆర్డబ్ల్యుఎ ఆహార కేంద్రం వెలుపల బారులు తీరి నిలుచున్న వారిపై ఇజ్రాయిల్ సైన్యం దారుణంగా బాంబు దాడులు జరిపింది. ఈ దాడిలో మొత్తంగా ఐదుగురు మరణించగా, గాజా నగరంలో జరిపిన మరో దాడిలో ఆరుగురు మరణించగా, 83మంది గాయపడ్డారు. ఇటీవలి వారాల్లో సాయం కోసం వేచి వున్న సామాన్యులపై దారుణమైన దాడులకు దిగడం బాగా ఎక్కువైంది. గాజాలో సాయం అందుకోవడానికి వెళ్లడం కూడా చాలా ప్రమాదకరమైనదిగా మారింది. దాడులు జరిగిన కువైట్ రౌండ్ అబౌట్ ప్రాంతం మృత్యు కుహరంగా మారిందని మీడియా వర్గాలు వ్యాఖ్యానించాయి. ఆహారం కోసం వెళ్ళిన వారిని ఇలా చంపేస్తుంటే ఇంకా గాజాలోకి సహాయ ట్రక్కులు రావడంలో ప్రయోజనం ఏమిటని బాధితులు ప్రశ్నిస్తున్నారు. ఇజ్రాయిల్ బలగాల ఈ దూకుడు చర్యలతో సహాయ కార్యకర్తల విధులకు కూడా తీవ్ర ఆటంకం కలుగుతోంది. ఇప్పటివరకు ఇలా ఆహార పంపిణీ కేంద్రాలపై జరిగిన దాడుల్లో 400మంది వరకు పాలస్తీనియన్లు మరణించారు.

# అమిత్ షా అస్సాం పర్యటన రద్దు...

గౌహతి: సిఎఎకి వ్యతిరేకంగా ప్రజల నిరసనలకు భయపడి కేంద్ర హోంమంత్రి అమిత్ షా అస్సాం పర్యటనను రద్దు చేసుకున్నారు. మార్చి 15న అస్సాంలో జరిగే ఓ అధికారిక కార్యక్రమానికి ఆయన హాజరవ్వాల్సి ఉంది. అమిత్ షా పర్యటన రద్దయిందని అస్సాం ముఖ్యమంత్రి హిమంత బిశ్వ శర్మ ప్రకటించారు. మరోవైపు అస్సాంలో సిఎఎ వ్యతిరేక ఉద్యమం తీవ్రరూపం దాల్చింది. ముఖ్యంగా విద్యార్థులు ఉద్యమంలోకి దిగారు. ఈ రోజు గౌహతి సహా పలు జిల్లాల్లో నిరసన ప్రదర్శనలు జరిగాయి .




ప్రధాని నరేంద్ర మోడీ, అమిత్ షా దిష్టిబొమ్మలను నిరసనకారులు దగ్ధం చేశారు. శివసాగర్లో ఆందోళనకారులతో పోలీసులు వాగ్వాదానికి దిగారు. మరోవైపు, అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ సిఎఎకి వ్యతిరేకంగా సుప్రీంకోర్టులో కేసు వేసింది. పార్టీ తరపున అసెంబ్లీలో ప్రతిపక్ష నేత దేబ్బ్రత సైకియా, బార్పేట కాంగ్రెస్ ఎంపీ అబ్దుల్ ఖలేక్ సుప్రీంకోర్టులో కేసు వేశారు. సిఎఎ అమల్లోకి వచ్చిన తర్వాత సుప్రీంకోర్టులో మూడు కేసులు దాఖలయ్యాయి. మార్చి 11వ తేదీ రాత్రి రూల్ను అమలు చేసిన మరుసటి రోజే డివైఎఫ్ఐ, ముస్లిం లీగ్లు కేసు వేశాయి. మూడు అంశాలను దష్టిలో ఉంచుకుని కేసు దాఖలు చేసినట్లు దేబ్బ్రత సైకియా సుప్రీంకోర్టులో పిటషన్ వేశారు. మొదటిది, సిఎఎ రాజ్యాంగంలోని ఆర్టికల్ 14ను ఉల్లంఘిస్తుంది. ఈ విభాగం సమానత్వ హక్కు గురించి మాట్లాడుతుంది. కానీ మతం ఆధారంగా పౌరసత్వం ఇవ్వాలనేది సిఎఎ ఉద్దేశం. రెండవది, సిఎఎ అస్సాం ఒప్పందాన్ని బలహీనపరిచింది. చాలా పోరాటాల తర్వాత 1985లో అస్సాం ఒప్పందం కుదిరింది. మూడవది, సిఎఎ ఆరు ముస్లిమేతర మతస్తులకు పౌరసత్వాన్ని అందిస్తుంది. ముస్లింలతో పాటు తమిళులు కూడా ఈ చట్టం నుండి మినహాయించబడ్డారు. శ్రీలంక నుండి వచ్చిన తమిళులు కూడా ఈ చట్టం ప్రకారం పౌరసత్వానికి అర్హులు కాదు.

# యుద్ధ ట్యాంకును నడిపిన కిమ్



**సియోల్ :** ఉత్తర కొరియా అధ్యక్షుడు కిమ్ జోంగ్ ఉన్ మరోసారి వార్తల్లో నిలిచారు. నూతనంగా రూపొందించిన యుద్ధ ట్యాంకుల్ని నడిపే సైనిక శిక్షణను వీక్షించేందుకు వెళ్లిన ఆయన స్వయంగా యుద్ధ ట్యాంక్ను నడిపారు. దీనిని 'ప్రపంచంలోనే అత్యంత శక్తిమంతమైన యుద్ధ ట్యాంకు'గా కిమ్ అభివర్ణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ(కేసీఎన్ఏ) తెలిపింది. మరోవైపు అగ్రరాజ్యం అమెరికా, దక్షిణ కొరియాలు సంయుక్తంగా నిర్వహించిన 11 రోజుల వార్షిక సైనిక విన్యాసాలు గురువారంతో ముగియనున్నాయి. ఈ విన్యాసాలకు ప్రతిస్పందనగా ఉత్తర కొరియా సైనిక శిక్షణను ఏర్పాటు చేసినట్లు తెలుస్తోంది. 2022 ఆరంభం నుంచి ఉత్తర కొరియా నిరంతరం క్షిపణులు, అత్యాధునిక తుపాకులు సహా వివిధ రకాల ఆయుధాలను ప్రయోగాత్మకంగా పరీక్షిస్తోంది. కాగా, దీనికి ప్రతిస్పందనగా అమెరికా, దక్షిణ కొరియా, జపాన్ త్రైపాక్షిక సైనిక కసరత్తులు నిర్వహిస్తున్నాయి. భారీ యుద్ధ ట్యాంకులతో చేసిన విన్యాసాల్లో ఉత్తర కొరియా సైన్యం అత్యంత కఠిన పరిస్థితుల్లో శత్రువులను ఎదుర్కోవడానికి సిద్ధమైనట్లు కేసీఎన్ఏ వెల్లడించింది.


# మైనర్ బాలికపై లైంగిక వేధింపులు...



**- బిజెపి నేత యడియూరప్పపై పోక్సో కేసు**

బెంగళూరు : కర్నాటక మాజీ ముఖ్యమంత్రి, బిజెపి సీనియర్ నేత బిఎస్ యడియూరప్పపై లైంగిక వేధింపుల కేసు నమోదయింది. 17 ఏండ్ల మైనర్ బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడినట్లు బాలిక తల్లి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బెంగళూరులోని సదాశివనగర్ పోలీసులు పోక్సో చట్టం కింద యడియూరప్ప పై కేసు నమోదు చేశారు. ఫిబ్రవరి 2వ తేదీన ఓ చీటింగ్ కేసుకు సంబంధించి సహాయం కోరుతూ %ొా% తన 17 ఏండ్ల కుమార్తెతో కలిసి యడియూరప్ప దగ్గరకు వెళ్లామని, ఆ సమయంలో తన కుమార్తెను బిజెపి నేత యడియూరప్ప బలవంతంగా గదిలోకి లాక్కెళ్లి లైంగిక దాడికి పాల్పడ్డారంటూ బాధితురాలి తల్లి ఫిర్యాదులో పేర్కొన్నారు. గురువారం సాయంత్రం వాళ్లు పోలీసులను ఆశ్రయించగా.. అర్ధరాత్రి తర్వాత పోలీసులు ఆయనపై కేసు నమోదు చేశారు. అయితే ఈ విషయమై కర్నాటక మాజీ ముఖ్యమంత్రి ఇప్పటివరకు స్పందించలేదు. 2008-2011 మధ్య కర్నాటక ముఖ్యమంత్రిగా యడియూరప్ప పనిచేశారు. 2018లో కొద్ది రోజులపాటు, ఆ తర్వాత జూలై 2019-2021 మధ్య మరోసారి ముఖ్యమంత్రిగా పనిచేశారు. 2021, జులైలో బిజెపి అధిష్టానం యడియూరప్పను ముఖ్యమంత్రి పదవి నుంచి తప్పించింది. ప్రస్తుతం ఆయన కుమారుడు విజయేంద్ర యడియూరప్ప రాష్ట్ర బిజెపి అధ్యక్షుడిగా కొనసాగుతున్నారు.

# అవి అణు బెదిరింపులు కావు.. అమెరికా వక్రీకరించింది



మాస్కో: తమ దేశ ఉనికిని, సార్వభౌమత్వాన్ని, స్వాతంత్ర్యాన్ని దెబ్బతీసే ఎలాంటి చర్యలు చేపట్టినా అణు దాడికి వెనుకాడబోమని రష్యా అధ్యక్షుడు పుతిన్ నుంచి బెదిరింపులు వచ్చిన సంగతి తెలిసిందే. అయితే ఆయన మాటలను తప్పుగా అన్వయించారంటూ అధ్యక్ష కార్యాలయం క్రెమ్లిన్ పేర్కొంది. 'పుతిన్ మాటలను ఉద్దేశపూర్వకంగా తప్పుగా అన్వయించారు. ఇంటర్వ్యూలో ఆయన అణ్వాయుధాలను ఉపయోగించడం గురించి ఎలాంటి బెదిరింపులు చేయలేదు. వాటి వినియోగానికి దారితీసే కారణాల గురించి మాత్రమే మాట్లాడారు" అంటూ అమెరికాపై విమర్శలు గుప్పించింది. మార్చి 15-17 మధ్య రష్యా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బుధవారం పుతిన్ స్థానిక మీడియాకు ఇంటర్వ్యూ ఇచ్చారు. ఉక్రెయిన్తో యుద్ధం ప్రారంభమైన తర్వాత జరుగుతున్న ఎన్నికలు కావడంతో ఆయన విజయంపై ప్రపంచవ్యాప్తంగా పలు దేశాలు ఆసక్తిగా చూస్తున్నాయి. అకారణంగా ఉక్రెయిన్పై అణ్వాయుధాలు ఉపయోగించాల్సిన అవసరం రష్యాకు లేదని ఈ ఇంటర్వ్యూలో పుతిన్ స్పష్టంచేశారు. "సాంకేతికంగా అణు యుద్ధానికి రష్యా సిద్ధంగా ఉంది. కానీ, అందుకు తొందరపడటం లేదు. మాకు కొన్ని విధివిధానాలున్నాయి. ఈ విషయం అమెరికాకు తెలుసు. ఒకవేళ ఉక్రెయిన్కు మద్దతుగా సైన్యాన్ని పంపితే.. యుద్ధంలో ఆ దేశం నేరుగా జోక్యం చేసుకున్నట్లే. దానికి తప్పకుండా బదులిస్తాం. రష్యా-అమెరికా మధ్య సంబంధాలను వ్యూహాత్మక చర్చలు జరిపేందుకు చాలామంది నిపుణులు ఉన్నారు" అని వ్యాఖ్యానించారు. ఉక్రెయిన్తో చర్చలు జరిపేందుకు రష్యా సుముఖంగా ఉందని ఒక ప్రశ్నకు సమాధానం చెప్పారు. అయితే, ఆ చర్చలు వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా జరగాలన్నారు.


# ఖాళీ కడుపుతో యాలకులు తినొచ్చా....?




మన వంటింట్లో దొరికే మసాలా దినుసులలో యాలకులు కూడా ఒకటి. ఈ యాలకులని ఎన్నో రకాల వంటల్లో ఉపయోగిస్తూ ఉంటారు. ఇవి కేవలం రుచి పరంగానే మాత్రమే కాకుండా వాసన పరంగా కూడా ఎంతో అద్భుతంగా ఉంటాయి. యాలకులను తరచుగా వినియోగించడం వల్ల ఎన్నో రకాల సమస్యల నుంచి బయటపడవచ్చు. ఇందులో విటమిన్స్ తో పాటు ఫైబర్, జింక్, ఐరన్, మాంగనీస్, మెగ్నీషియం లాంటి అనేక పోషక పదార్థాలు ఉన్నాయి. నోటి దుర్వాసన లాంటి సాధారణ సమస్యలతో పాటు గుండెపోటు లాంటి అసాధారణ సమస్యలను నివారించడంలో యాలకులు కీలకపాత్ర వహిస్తాయి. బరువు తగ్గాలనుకునేవారు ప్రతిరోజు రాత్రి ఒక యాలకులు తిని ఒక గ్లాసు వేడి నీరు తాగడం వల్ల శరీరంలో ఉష్ణోగ్రతలు పెంచుతుంది. ఫలితంగా అధిక బరువు చెడు కొలెస్ట్రాల్ని తగ్గిస్తుంది. అయితే ఇన్ని పోషకాలు సమృద్ధిగా ఉండే యాలకులను ప్రతీరోజూ ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. మరి ఖాళీ కడుపుతో యాలకులు తింటే ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో ఇప్పుడు మనం తెలుసుకుందాం.. ఖాళీ కడుపుతో యాలకులను తీసుకోవడం వల్ల పురుషులలో స్పెర్మ్ నాణ్యత మెరుగుపడుతుంది. స్పెర్మ్ కౌంట్ కూడా బాగా పెరుగుతుంది. లైంగిక సామర్థ్యాన్ని యాలుకలు మెరుగుపరుస్తాయి. అంతేకాదు విపరీతంగా బరువు ఉన్నవారు బరువు తగ్గడానికి రోజు ఖాళీ కడుపుతో యాలుకలను తీసుకోవడం ప్రయోజనాన్ని చేకూరుస్తుంది. యాలకులలో ఉండే పోషకాలు బరువును తగ్గించడంలో గణనీయంగా పని చేస్తాయి. యాలకులలో ఉండే పోషకాలు క్యాన్సర్ కణాల అనియంత్రిత పెరుగుదలను నిరోధిస్తాయి. క్యాన్సర్ బారి నుండి రక్షణ కల్పిస్తాయి. యాలుకలు తీసుకోవడం వల్ల స్త్రీల లైంగిక ఆరోగ్యం మెరుగుపడుతుంది. ప్రతిరోజు ఖాళీ కడుపుతో వీటిని తీసుకుంటే వీరిలో లైంగిక సామర్థ్యం పెరుగుతుంది. యాలుకలను ఖాళీ కడుపుతో తీసుకోవడం వల్ల జలుబు, దగ్గు నుండి త్వరగా ఉపశమనం లభిస్తుంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం యాలకులలో లభించే పోషకాలు దగ్గు సమస్య నుండి ఉపశమనాన్ని అందించడంలో ఎంతో ప్రయోజనకరంగా పరిగణించబడతాయి.

# గ్యాక్ ఫ్రూట్‌తో ఆ సమస్యలకు చెక్....!

గ్యాక్ పండును అడవి కాకర అని కూడా అంటారు. ఇది ఆగ్నేయాసియా, ఆస్ట్రేలియాలోని కొన్ని ప్రాంతాలకు చెందిన పండు. ఇది ఎరుపు రంగులో కనిపిస్తుంది. దీనిలో బీటా కెరోటిన్, లైకోపీన్ అనే యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. గ్యాక్ పండును శాస్త్రీయంగా మోమోర్డికా కొచిన్‌చినెన్సిస్ అంటారు. పుచ్చకాయ, దోసకాయ కుటుంబానికి చెందినది. గ్యాక్ పండ్లు గోళాకారంలో ఉంటాయి. ఒక్కొక్కటి కిలో వరకు బరువు కలిగి ఉంటాయి. ఈ పండులో గొప్ప ఔషధ గుణాలున్నాయి. పండ్ల రసం త్రాగాలి. ఇది తీగ కాబట్టి, దానిని పెంచడం సులభం. మగ, ఆడ పువ్వులు వేర్వేరు మొక్కలపై ఉంటాయి. సాధారణంగా 5 నుంచి 10 సెంటీమీటర్ల పొడవు గల పువ్వులను ఉత్పత్తి చేస్తాయి. దీని తీగలు 20 మీ పొడవు వరకు పెరుగుతాయి. ఈ తీగలు నాటిన 2-3 నెలల తర్వాత దాని పువ్వులు సంవత్సరానికి ఒకసారి, గుత్తులుగా వికసిస్తాయి. గ్యాక్ పండ్లలో విటమిన్లు ఎ, సి, ఇ, బి6, ఫోలిక్ యాసిడ్, పొటాషియం, మెగ్నీషియం, ఐరన్ వంటి ముఖ్యమైన పోషకాలు పుష్కలంగా ఉంటాయి. యాంటీఆక్సిడెంట్లకు మంచి మూలం. వీటిలో ఉండే లైకోపీన్, ఇది కణాల నష్టం నుండి కణాలను రక్షిస్తుంది. గ్యాక్ పండ్లలోని యాంటీ ఆక్సిడెంట్లు క్యాన్సర్ కణాలు ఏర్పడకుండా నిరోధిస్తాయి. గ్యాక్ పండ్లలోని లైకోపిన్ కంటి ఆరోగ్యానికి మంచిది.




# దగ్గుతో బాధపడుతున్నప్పుడు ఈ జాగ్రత్తలు తప్పనిసరి?



దగ్గుతో బాధపడుతున్నప్పుడు ఖచ్చితంగా చాలా జాగ్రత్తగా ఉండాలి. లేదంటే ప్రాణానికే చాలా ప్రమాదం. దగ్గు ఉన్నప్పుడు సాయంత్రం ఉడికించిన ఆహారానికి బదులుగా 6 గంటల లోపు పండ్లను మాత్రమే ఆహారంగా తీసుకోవడం వల్ల ఇన్ఫెక్షన్ త్వరగా తగ్గి దగ్గు తగ్గుతుందని వారు చెబుతున్నారు. ఇలా చేయడం వల్ల రాత్రి పడుకున్న తరువాత దగ్గు రాకుండా ఉంటుందని దగ్గుకు కారణమయ్యే ఇన్ఫెక్షన్ త్వరగా తగ్గుతుందని కాబట్టి దగ్గుతో బాధపడేటప్పుడు పండ్లను, పండ్ల రసాలను చక్కగా తీసుకోవచ్చని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. ఉప్పు, నూనె, పంచదార ఎక్కువగా ఉన్న వాటిని తీసుకోవడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గడంతో పాటు కఫం, శ్లేష్మం ఇంకా ఎక్కువయ్యి దగ్గు ఇంకా ఎక్కువవుతుందని నిపుణులు చెబుతున్నారు. దగ్గు ఎక్కువగా ఉన్నప్పుడు పంచదార, బెల్లం, చల్లటి నీరు, చల్లటి పెరుగు వంటి వాటిని తీసుకోవడం మానేయాలని నిపుణులు చెబుతున్నారు. ఇవన్నీ కూడా దగ్గును మరింత ఎక్కువ చేస్తాయని వారు చెబుతున్నారు. పండ్ల రసాలు గొంతుకు ఎంతో హాయిగా ఉంటాయని ముఖ్యంగా నారింజ, బత్తాయి వంటి పండ్ల రసాల్లో కొద్దిగా తేనె కలిపి తీసుకోవడం దగ్గు త్వరగా తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కారణమయ్యే ఇన్ఫెక్షన్ తగ్గాలంటే మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడాలి. రోగనిరోధక వ్యవస్థ బలపడాలంటే మన శరీరానికి విటమిన్ సి, ఎ, ఇ, బి కాంప్లెక్స్ విటమిన్స్ అవసరమవుతాయి. ఈ పోషకాలు ఎంత ఎక్కువగా శరీరానికి అందితే తగ్గు అంత త్వరగా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. ఈ పోషకాలు ఎక్కువగా పండ్లలల్లో ఉంటాయని వీటిని తీసుకోవడం వల్ల దగ్గు మరింత త్వరగా తగ్గుతుందని నిపుణులు చెబుతున్నారు. దగ్గుతో బాధపడుతున్నప్పుడు పండ్ల రసాలను తీసుకోవాలని వీటికి బదులుగా ఉప్పు, నూనె, పంచదార ఉన్న పదార్థాలను తీసుకోవడం మానేయాలని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కాబట్టి ఖచ్చితంగా ఈ జాగ్రత్తలు పాటించండి. ఇవన్నీ కూడా దగ్గును మరింత ఎక్కువ చేస్తాయని వారు చెబుతున్నారు. పండ్ల రసాలు గొంతుకు ఎంతో హాయిగా ఉంటాయని ముఖ్యంగా నారింజ, బత్తాయి వంటి పండ్ల రసాల్లో కొద్దిగా తేనె కలిపి తీసుకోవడం దగ్గు త్వరగా తగ్గుతుందని ఆరోగ్య నిపుణులు చెబుతున్నారు. కారణమయ్యే ఇన్ఫెక్షన్ తగ్గాలంటే మన శరీరంలో రోగనిరోధక వ్యవస్థ మరింత బలపడాలి. రోగనిరోధక వ్యవస్థ బలపడాలంటే మన శరీరానికి విటమిన్ సి, ఎ, ఇ, బి కాంప్లెక్స్ విటమిన్స్ అవసరమవుతాయి.

# టిఫిన్‌లోకి ఇడ్లీ దోశ తినడం అంటే ఇష్టమా..?



సాధారణంగా చాలామంది పొద్దున లేవగానే కాఫీలు టీలు పడందే పొద్దుగడవదు. ఈ కాఫీ,టీలతోనే ఆరోగ్యం చెడగొట్టుకుంటూ ఉన్నారంటే,ఇక టిఫిన్ మాట చెప్పనక్కర్లేదు. టిఫిన్ సమయంలో ఎక్కువగా చాలామంది ఇడ్లీ ,దోశ తినడానికి ఇష్టపడుతున్నారు. మరి ముఖ్యంగా ఇడ్లీ అంటే చాలా ఈజీగా అరుగుదల అవుతుందని,తక్కువ క్యాలరీలు ఉంటాయని అపోహ పడుతూ ఉంటారు. కానీ దీనివల్ల చాలా అనారోగ్య సమస్యలు కలుగుతాయని హెచ్చరిస్తున్నారు ఆహార నిపుణులు. ఇవి దీర్ఘకాలం పాటు తింటే అంతే సంగతులట. మరి ఇంకెందుకు ఆలస్యం ఆ అనారోగ్య సమస్యలు ఏంటో మనము తెలుసుకుందాం పదండీ.. నిజానికి బియ్యం లో ఉన్న క్యాలరీల కన్నా,మినపప్పు లోనే అధికంగా క్యాలరీలో ఉంటాయి. ఎవరైతే డైట్ చేయాలని ఇడ్లీ దోశలు తింటూ ఉంటారో,వారికి ఎటువంటి ప్రయోజనము కలగదు. ఎందుకంటే ఇడ్లీ,దోశలను బియ్యము మరియు మినపప్పులతో తయారుచేస్తారు కనుక. ఇందులో ఉన్న కార్బోహైడ్రేట్స్ వారి బరువును మరింత పెంచుతుందే తప్ప తగ్గించదు. రోజు దోశ మరియు ఇడ్లీలను పులియబెట్టిన పిండితోనే తయారు చేస్తారు. కనుక ఇందులో ఉన్న బ్యాక్టీరియా క్రమంగా కడుపులో గ్యాస్ట్రిక్ యాసిడ్స్ ని ఎఫెక్ట్ చేసి, గ్యాస్ ఫార్మ్ అయ్యేలా ప్రేరేపిస్తుంది. దీనితో గ్యాస్,అజీర్తి సమస్యలు కలుగుతాయి. ఇడ్లీ,దోశ బ్యాటర్ లో ఉన్న కార్బోహైడ్రేట్స్ రక్తంలోని గ్లూకోస్ లెవ్వాల్సిన పెంచి,మధుమేహానికి దారి తీస్తాయి. ఇక ఆల్రెడీ మధుమేహంతో బాధపడేవారు వీటికి ఎంత దూరంగా ఉండే అంత మంచిది. వీటన్నిటి బదులుగా పూర్వకాలంలో మన పెద్దలు అందించిన ఆహారాలు తినడం చాలా బెటర్ అని చెబుతున్నారు ఆహార నిపుణులు.


# ఎండబారి నుంచి తప్పించుకోండి ఇలా....

ఎండలు ఇప్పటికే తీవ్రరూపం దాల్చాయి. చాలామంది ఎండల ధాటికి వడదెబ్బకు గురవుతున్నారు. ఎండ బారిన పడకుండా ఉండాలంటే కొన్ని జాగ్రత్తలు తప్పనిసరి. వీలైనంత వరకు ఎండలోకి వెళ్లడం మానుకోవాలి. ఎండలో బయటకు వెళ్లాల్సి వస్తే తెల్లటి గొడుగు ఉపయోగించండి మీన రాశిలో సూర్య సంచారం వల్ల ఈ రాశులకి అశుభం, పనిలో ఆటంకాలు ఉంటాయి. నలుపు మరియు నీలం రంగులు సూర్యరశ్మిని త్వరగా గ్రహిస్తాయి కాబట్టి నలుపు మరియు నీలం రంగుల బట్టలు ధరించవద్దు. వీలైనంత వరకు కాటన్ దుస్తులు ధరించండి. వృద్ధులు మరియు పిల్లలకు ఇంట్లో ఎక్కువ నీరు త్రాగడానికి ఇవ్వండి. ఈ ఎండలో విటమిన్ 'సి' లోపించడం వల్ల నిమ్మరసం ఎక్కువ చేసి తాగండి. పంచదారకు బదులు బెల్లం వాడండి. తులసి ఆకులను మిక్సీలో వేసి మెత్తగా నూరి రెండు గ్లాసుల నీళ్లతో ఉదయం నిద్రలేచిన వెంటనే తాగితే పనిలో అలసట రాదు. ఆహారంలో ఎక్కువ మసాలాలు వాడకూడదు, మసాలాల వల్ల మలద్వారంలో వేడి ఎక్కువై



మలవిసర్జనలో ఇబ్బంది ఏర్పడి పైల్స్ వచ్చే అవకాశం ఎక్కువ. ఈ సమయంలో తల, మెదడు చల్లగా ఉండాలి కాబట్టి రెండు రోజులకు ఒకసారి రాత్రి పడుకునేటప్పుడు పటిక నూనె రాసుకుని, కొబ్బరినూనెకు బదులు ఉదయాన్నే తలస్నానం చేయాలి.

# కిడ్నీలని క్లీన్ చేసే ఫుడ్స్ ఇవే?



మన కిడ్నీలు ఎల్లప్పుడూ ఆరోగ్యంగా ఉండాలంటే ఖచ్చితంగా క్యాల్షియం ఎక్కువగా ఉండే ఆహారం తినడం చాలా అవసరం.. కిడ్నీ సమస్యలు ఉంటే క్యాల్షియం అధికంగా ఉండే ఆహారాన్ని తినకూడదని చాలా మంది భావిస్తారు. కానీ కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు అవసరం. కాల్షియం అధికంగా ఉండే ఆహారాలు మూత్రపిండాల ఆరోగ్యానికి మంచివిగా పరిగణిస్తారు. కిడ్నీ ఆరోగ్యానికి సోయా, బాదం పాలు, టోఫు, బలవర్ధకమైన తృణధాన్యాలు తప్పకుండా తినండి. కిడ్నీలు ఆరోగ్యంగా ఉండాలంటే రోజువారీ ఆహారంలో ఈ రసాలను కూడా చేర్చుకోవడం మంచిది. మీకు కిడ్నీ సమస్యలు ఉంటే, మీ ఆహారంలో ఎర్ర ద్రాక్షను చేర్చుకోండి. సాయంత్రం అల్పాహారంగా కొన్ని ఎర్ర ద్రాక్షలను తినడం వల్ల మూత్రపిండాల ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఇందులో ఉండే రెస్వెరాట్రాల్ సమ్మేళనం కిడ్నీ వాపు ఇంకా చికాకును తగ్గిస్తుంది. అలాగే కిడ్నీలను శుభ్రం చేయాలనుకుంటే ఆరెంజ్ జ్యూస్ తయారు చేసి తాగండి. విటమిన్ సి, సిట్రిక్ యాసిడ్ కలిగిన ఈ పండు చాలా మేలు చేస్తుంది. దీన్ని తాగడం వల్ల మూత్రపిండాల్లో రాళ్లు ఏర్పడటం ఆగిపోతుంది. ఇంకా అలాగే పుచ్చకాయ, క్యారెట్, దోసకాయల రసాన్ని అల్పాహారంగా త్రాగాలి. కిడ్నీలోని మురికిని బయటకు పంపడంలో ఈ జ్యూస్ చాలా సహాయపడుతుంది. బీట్‌రూట్, నిమ్మరసం, చిన్న అల్లం ముక్కలను కలపండి.

# బెల్లం టీ తాగుతున్నారా...?



ప్రస్తుత రోజుల్లో చాలామంది తీపి పదార్థాలలో చక్కెరకు బదులుగా ఎక్కువగా బెల్లాన్ని వినియోగిస్తున్నారు. అటువంటి వాటిలో బెల్లం టీ కూడా ఒకటి. చాలామంది టీ కాఫీలలో చక్కెరకు బదులుగా బెల్లంని ఉపయోగిస్తున్నారు. సాధారణంగా ఎక్కువమంది ప్రజలకు కాఫీ, టీ అలవాటు ఉంటుంది. చలికాలంలో పొద్దున్నే ఒక చుక్క వేడి వేడి టీ తాగాలని అందరూ అనుకుంటారు. దాంతో కొందరు బెల్లంతో తయారు చేసిన టీలు తాగితే మరికొందరు చెక్కరతో తయారు చేసిన తయారు టీలు తాగుతూ ఉంటారు. మీరు కూడా తరచుగా బెల్లంతో తయారు చేసిన టీ తాగుతూ ఉంటే వెంటనే ఇది తెలుసుకోండి.. బెల్లంటీ తాగితే బరువు తగ్గడమే కాకుండా కొన్ని దీర్ఘకాలిక సమస్యలకు కూడా దూరంగా ఉండవచ్చు. క్రమం తప్పకుండా బెల్లంటీ తాగుతుండటంవల్ల జీర్ణక్రియ సమస్యలు తగ్గుతాయి. యాంటీ ఆక్సిడెంట్ లక్షణాలు ఉంటాయి కాబట్టి జీర్ణక్రియ పెరుగుతుంది. మలబద్ధకం, అజీర్తి, గ్యాస్ వంటి సమస్యలు తగ్గుతాయి. చలికాలంలో చాలామంది సులువుగా బరువు పెర్నుగుతుంటారు. బరువు తగ్గాలనుకునేవారు ఆహారాన్ని మార్చి తీసుకోవాలి. కొవ్వును కరిగించడంలో బెల్లం టీ బాగా పనిచేస్తుంది. శీతాకాలంలో బెల్లంతో చేసిన ఆహారాలు తీసుకోవడంవల్ల శరీరంలో వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుంది. అదే శరీరానికి బలంగా మారుతుంది.

# ఓవర్సీస్‌లో వంద కోట్లు బిజినెస్ పై ప్రభాస్ కన్ను



రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం.




రిలీజ్‌కి దగ్గర పడుతుంటే ఔట్‌పుట్ ఎలా వచ్చింది? సెన్సార్ ఏం ఇచ్చింది? అనే విషయాల మీద ఎంత కాన్‌సెన్‌ట్రేషన్ ఉంటుందో, ఏరియాల వైజ్ బిజినెస్ ఎంత జరుగుతోంది? ఈ హీరోకి ఆయా ఏరియాల్లో ఎంత మార్కెట్ ఉంది? ఇంతకు ముందు అక్కడ ఏ లు టాప్ రేంజ్‌లో బిజినెస్ చేశాయి... అనే విషయాల మీద కూడా ఇంట్రస్ట్ అదే రేంజ్‌లో ఉంటుంది. ఇప్పుడు కల్కి విషయంలో సేమ్ డిస్కషన్ షురూ అయింది. తెలుగు ల ప్రీ రిలీజ్ బిజినెస్‌ల గురించి మాట్లాడుకోవాల్సి వస్తే ట్రిపుల్ ఆర్‌ని ఇగ్నోర్ చేయలేం. దాదాపు 450 కోట్ల బిజినెస్ చేసి చూపించి అందరి చేతా వావ్ అనిపించారు జక్కన్న. తారక్, చెర్రీ హీరోలుగా నటించిన ట్రిపుల్ ఆర్ కు ప్రీ రిలీజ్ క్రేజ్ మామూలుగా లేదు. ఆ కరిష్మాని క్యాష్ చేసుకున్నారు మేకర్స్. ఇప్పుడు అంతకు మించిన క్రేజ్ మాకుంది అని అంటున్నారు కల్కి ప్రొడ్యూసర్స్. ప్యాన్ ఇండియా స్టార్ ప్రభాస్ స్టామినాను కల్కి 2898 ఏడీ ప్రీ రిలీజ్ బిజినెస్‌లతో ప్రూవ్ చేస్తామంటున్నారు.


ఒక్క ఓవర్సీస్‌లోనే దాదాపు 100 కోట్లకు పైగా బిజినెస్‌ని టార్గెట్ చేస్తోంది టీమ్.ఇటు మన దగ్గర కూడా మంచి నెంబర్లనే టార్గెట్ చేస్తున్నారు మేకర్స్. నైజామ్‌లో 75 కోట్ల దాకా బిజినెస్ జరుగుతుందన్నది టాక్. ఆల్రెడీ ఈ ఏరియాలో సలార్‌కు 70 కోట్లకు పైగా షేర్ రావడంతో కాన్ఫిడెంట్‌గా ఉన్నారు మేకర్స్. అసలే ఫ్యూచరిస్టిక్ ఎలిమెంట్స్ తో, నెవర్ బిఫోర్ అన్నట్టు తెరకెక్కుతున్న కావడంతో రెట్టింపు నమ్మకంతో ఫిగర్‌ని కోట్ చేస్తున్నారు ప్రొడ్యూసర్లు. నైజామ్‌లోనే కాదు, మిగిలిన ఏరియాల్లోనూ రికార్డు స్థాయిలో ధర పలుకుతోంది కల్కి మూవీ. మే 9న వైజయంతీ మూవీస్‌కి కలిసొచ్చిన డేట్‌లో విడుదల కానుంది కల్కి.

అమితాబ్ బచ్చన్, దీపిక పదుకోన్, కమల్‌హాసన్, దిశా పాట్నీ అంటూ సూపర్‌డూపర్ కాస్టింగ్‌తో, మంచి టెక్నికల్ టీమ్‌తో సిద్ధమవుతోంది కల్కి. రేంజ్ అలా ఉంది కాబట్టి, ప్రీ రిలీజ్ బిజినెస్ మీద హైప్ భారీగా కనిపిస్తోంది

## అందుకే మొదటి భార్యతో విడిపోయాను



సీనియర్ నటుడు సురేష్ గురించి తెలుగు ప్రేక్షకులకు పరిచయం చేయాల్సిన అవసరం లేదు. హీరోగా ఆయన నటించిన సినిమాలు అన్ని మంచి హిట్స్ అందుకున్నాయి. ఇక హీరోగానే కాకుండా విలన్ గా, క్యారెక్టర్ ఆర్టిస్ట్ గా ఎన్నో మంచి పాత్రల్లో కూడా నటించాడు. ప్రస్తుతం అన్ని భాషల్లో ఆయన మంచి పాత్రలను ఎంచుకొని కెరీర్ ను కొనసాగిస్తున్నాడు. ఇక వయస్సు పైబడడంతో కొద్దిగా చిక్కిపోయిన సురేష్.. అంతే ఉత్సాహంతో పనిచేస్తున్నాడు. తాజాగా ఒక ఇంటర్వ్యూలో సురేష్ తన కెరీర్ తో పాటు వ్యక్తిగత విషయాలను కూడా పంచుకున్నాడు. సురేష్ కు 21 ఏళ్లకే పెళ్లి అయ్యింది. హరితా రెడ్డి అనే అమ్మాయిని సురేష్ వివాహం చేసుకున్నాడు. ఆమె వయస్సు అప్పటికి 18. ఆమె కూడా ఇండస్ట్రీలోనే ఉండేది. వీరికి ఒక బాబు. ఇక కొన్నేళ్ల తరువాత వీరు విడిపోయారు. ఆ తరువాత సురేష్.. దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడాడు. ఇకపోతే ఇప్పటివరకు ఆయన తన మొదటి భార్యకు ఎందుకు విడాకులు ఇచ్చాడు అనేది బయటపెట్టలేదు. ఈ ఇంటర్వ్యూలో ఆ విషయాలను పంచుకున్నాడు. " నా మొదటి భార్య పేరు హరితా రెడ్డి. ఆమెకు 18 ఏళ్ళు ఉన్నప్పుడే నాకు ఇచ్చి పెళ్లి చేశారు. ఆమెకేమో పై చదువులు చదువుకొని అమెరికాలో సెటిల్ అవ్వాలని ఉండేది. నేనేమో సినిమాలు అంటూ తిరిగేవాడిని. మా ఇద్దరి మధ్య ఎలాంటి గొడవలు లేవు. తన ఇష్టాన్ని నేను గౌరవించాను. ఆమె చదువుకొని అమెరికాలో సెటిల్ అయ్యింది. విడాకులు తీసుకున్నాకా అక్కడే రెండో పెళ్లి చేసుకుంది. తన ఆస్తి, నా ఆస్తి అని చూడలేదు.. ఉన్న ఆస్తిలో ఇద్దరం చెరో సగం తీసుకున్నాం. ఇక నేను దర్శక రచయిత్రి అయిన రాశీని వివాహమాడను. భార్యాభర్తలుగా మాత్రమే మేము విడిపోయాము. స్నేహితులుగా ఎప్పుడు కలిసే ఉన్నాం. హరిత భర్త చాలా మంచివాడు. నా కొడుకును కూడా ఎంతో బాగా చూసుకుంటాడు. నేను అమెరికా వెళ్ళినప్పుడల్లా వాళ్ళ ఇంట్లోనే ఉంటాను. వారు ఇండియా వస్తే మా ఇంట్లో ఉంటారు. బంధం విడిపోయినా స్నేహం మాత్రం ఎప్పుడు మా మధ్య ఉంది" అని చెప్పుకొచ్చాడు. ప్రస్తుతం ఈ వ్యాఖ్యలు నెట్టింట వైరల్ గా మారాయి.



## త్వరలో మరో పోరాటానికి సిద్ధం

యంగ్ టైగర్ ఎన్టీఆర్ మరో వార్ కి రెడీ అవుతున్నాడు%ా% ఫిబ్రవరి 14 నుంచి దేవర నెక్స్ట్ షెడ్యూల్ ని స్టార్ట్ చేయడానికి కొరటాల శివ అండ్ టీమ్ ప్రిపేర్ అవుతున్నారు. గత కొంతకాలంగా సైఫ్ అలీ ఖాన్ యాక్సిడెంట్ అయ్యి దేవర షూటింగ్ ఆగింది. ఎన్నికలు, సైఫ్ యాక్సిడెంట్ కారణంగా దేవర ఏప్రిల్ 5 నుంచి వెనక్కి వెళ్లింది. రిలీజ్ వాయిదా పడింది కాబట్టి ఇకపై దేవర షూటింగ్ లేట్ గా కంప్లీట్ చేస్తారు అనుకుంటే కొరటాల-ఎన్టీఆర్ లు సైఫ్ లేని పార్ట్ ని కంప్లీట్ చేయడానికి సిద్ధమయ్యారు. సెకండ్ హీరోయిన్ కూడా ఈ లేటెస్ట్ షెడ్యూల్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. దేవర క్యారెక్టర్, సెకండ్ హీరోయిన్, ఇతర కాస్ట్ ఈ షెడ్యూల్ లో జాయిన్ అవ్వనున్నారు. నవంబర్ చివరి నాటికి లేదా డిసెంబర్ మిడ్ కి దేవర సినిమా షూటింగ్ పార్ట్ కంప్లీట్ చేయాల్సి ఉంది కానీ అనేక కారణాల వలన దేవర డిలే అవుతూనే ఉంది.

ఈ డిలే కారణంగా దేవర రిలీజ్ డేట్ పోస్ట్ పోన్ అయ్యింది, వార్ 2 లేట్ అవుతుంది. దేవరలో తన పార్ట్ వరకూ కంప్లీట్ చేసైనా సరే వార్ 2 సెట్స్ లో జాయిన్ అవ్వడానికి ఎన్టీఆర్ రెడీ అవుతున్నాడు. దాదాపు మార్చ్ నెలలో ఎన్టీఆర్ వార్ 2 సెట్స్ లో జాయిన్ అయ్యే అవకాశం ఉంది. హ్రితిక్ రోషన్ కూడా వార్ 2 అనుకున్న దానికన్నా ముందే స్టార్ట్ అవుతుందని ఫైటర్ ప్రమోషన్స్ లో చెప్పాడు కాబట్టి మార్చ్ నుంచే వార్ 2 స్టార్ట్ అయ్యే ఛాన్స్ ఉంది.

## వరుస ప్రాజెక్టులతో రజనీ బిజీ.. బిజీ



యంగ్ హీరోలను స్పీడున్నోళ్లు అంటుంటాం. కానీ సీనియర్ల స్పీడు చూస్తుంటే, వి వాంట్ టు ఫాలో ఫాలో యూ అనాలనిపించేలా ఉంది. నేము, ఫేము వాళ్లకి ఊరికి రాదనిపిస్తోంది. మరీ ముఖ్యంగా రజనీ ఫిల్మోగ్రఫీలో లైనప్ చూస్తుంటే... సూపర్ తలైవా అనాలనిపిస్తోంది ఫ్యాన్స్ కి. ఏడు పదులు దాటిన ఏజ్‌లో రఫ్ఫాడించేస్తున్నారు రజనీకాంత్. వయసుకు తగ్గ కేరక్టర్లు సెలక్ట్ చేసుకుంటూ, ఫ్యాన్స్ కి ఏం కావాలో గుర్తుపెట్టుకుని శాటిస్ఫై చేస్తూ వారెవా అనిపించుకుంటున్నారు. యంగ్ హీరోలను స్పీడున్నోళ్లు అంటుంటాం. కానీ సీనియర్ల స్పీడు చూస్తుంటే, వి వాంట్ టు ఫాలో ఫాలో యూ అనాలనిపించేలా ఉంది. నేము, ఫేము వాళ్లకి ఊరికి రాదనిపిస్తోంది. మరీ ముఖ్యంగా రజనీ ఫిల్మోగ్రఫీలో లైనప్ చూస్తుంటే... సూపర్ తలైవా అనాలనిపిస్తోంది ఫ్యాన్స్ కి.ఏడు పదులు దాటిన ఏజ్‌లో రఫ్ఫాడించేస్తున్నారు రజనీకాంత్. వయసుకు తగ్గ కేరక్టర్లు సెలక్ట్ చేసుకుంటూ, ఫ్యాన్స్ కి ఏం కావాలో గుర్తుపెట్టుకుని శాటిస్ఫై చేస్తూ వారెవా అనిపించుకుంటున్నారు. ఈమధ్య జైలర్‌లో రజనీకాంత్‌ని చూసిన వారు, తలైవర్ ఈజ్ బ్యాక్ అని అన్నారు. నెల్సన్‌తో మళ్లీ ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నారు.జైలర్ సక్సెస్ ఎంజాయ్ చేస్తూ, అందరి ప్రశంసలు అందుకుంటూనే లాల్‌సలామ్ కంప్లీట్ చేశారు రజనీ. కూతురి కోసం చేసిన ఈ కు నెగటివ్ టాక్ స్ప్రెడ్ అయింది. అయినా పట్టించుకోకుండా వాట్ నెక్స్ట్ అంటూ మూవ్ అవుతున్నారు తలైవర్. లోకేష్ కనగరాజ్ దర్శకత్వంలో చేయనున్నారు రజనీకాంత్. విక్రమ్, లియో నచ్చి లోకేష్‌కి కాల్షీట్ ఇచ్చారు సూపర్‌స్టార్. రజనీ ఫ్యాన్‌గా తాను ఈ చేస్తానని అనౌన్స్ చేశారు లోకేష్. ప్రస్తుతం జ్ఞానవేల్ షూటింగ్‌తో బిజీగా ఉన్నారు తలైవర్. త్వరలోనే ఈ షూటింగ్ పూర్తవుతుంది. అటు కార్తీక్ సుబ్బరాజ్ కూడా తలైవర్ కోసం కథలు రెడీ చేస్తున్నారు. పేట్ట కాంబో ఈజ్ బ్యాక్ అంటూ అతి త్వరలోనే ను అనౌన్స్ చేసే అవకాశాలు ఉన్నాయంటోంది కోలీవుడ్. అయితే ఈ కథ పేట్టకు సీక్వెల్ అవుతుందా? లేకుంటే ఫ్రెష్ స్టోరీతో సాగుతుందా అనేది ప్రస్తుతానికి సస్పెన్స్.

## మరింత అందంగా మెరిసిపోతున్న శ్రీముఖి



బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది. చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు. బుల్లితెరపై టాప్ యాంకర్లలో శ్రీముఖి ఒకరు. ప్రస్తుతం వరుసగా లు.. ఇటు రియాల్టీ షోలకు హోస్టింగ్ చేస్తూ ఫుల్ బిజీగా ఉంటుంది ఈ అందాల యాంకరమ్మ. జులాయి తో నటిగా కెరీర్ ప్రారంభించిన శ్రీముఖి.. నేను శైలజ తో గుర్తింపు తెచ్చుకుంది. ఆ తర్వాత కొన్ని చిత్రాల్లో సహాయ నటిగా కనిపించి మెప్పించింది.చివరిసారిగా మెగాస్టార్ చిరంజీవి నటించిన భోళా శంకర్ మూవీలో కనిపించింది ఈ ముద్దుగుమ్మ. ఆ తర్వాత మరో ప్రాజెక్ట్ అనౌన్స్ చేయలేదు.ఇదిలా ఉంటే.. సోషల్ మీడియాలో నిత్యం చురుకుగా ఉండే శ్రీముఖి.. ఎప్పటికప్పుడు లేటెస్ట్ ఫోటోస్ షేర్ చేస్తూ నెట్టింట సందడి చేస్తుంటుంది. తాజాగా షేర్ చేసిన ఫోటోస్ ఆకట్టుకుంటున్నాయి.పర్పుల్ కలర్ డ్రెస్ లో ఎంతో అందంగా మెరిసిపోతుంది రాములమ్మ. స్టార్ మాలో వస్తున్న సూపర్ సింగర్స్ షో కోసం ఇలా ముస్తాబయ్యింది శ్రీముఖి. ఎంతో అందంగా ఉంది కదా.

## అలాంటి పాత్ర ఇవ్వకండి

దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు నటి కీర్తీ సురేష్. జాన్వీ కీర్తీ మధ్య జరిగిన సంభాషణ ఆకట్టుకుంటోంది. దయచేసి నాకు మీ లో అవకాశం ఇవ్వకండి అంటూ సందీప్‌రెడ్డి వంగాను ఉద్దేశించి రిక్వెస్ట్ చేశారు కంగనా రనౌత్. ఒకవేళ తన మాట కాదని సందీప్ ఛాన్స్ ఇస్తే, ఆయన ల్లోని ఆల్ఫా మేల్ కేరక్టర్లు ఫెమినిస్టులుగా మారిపోవాల్సి వస్తుందని, అలాంటప్పుడు లు ఫ్లాప్ అవుతాయని అన్నారు. సందీప్ డైరెక్ట్ చేసిన యానిమల్ మీద కంగన విమర్శలు గుప్పించిన విషయం తెలిసిందే. ఆ మాటలకు స్పోర్టివ్‌గా రియాక్ట్ అయిన సందీప్ రెడ్డి వంగా వ్యక్తిత్వాన్ని ప్రశంసించారు కంగన.చాలా మంది హీరోయిన్లు కెరీర్‌లో కొన్ని లాంగ్వేజెస్‌కి పరిమితమవుతుంటారు. కానీ శోభిత ధూళిపాళ అలా కాదు. ఏ భాషలో ఏ కథ నచ్చితే అక్కడ చేసుకుంటూ ముందుకెళ్తుంటారు. తెలుగు, తమిళ్, హిందీను దాటేసి హాలీవుడ్ తలుపు తట్టేశారు తెలుగమ్మాయి శోభిత.కథ వినగానే డిఫరెంట్‌గా అనిపిస్తే చాలు, ఇంకా కూడా భాషలను, సరిహద్దులను గురించి ఆలోచించే పరిస్థితి లేదంటున్నారు శోభిత. లేటెస్ట్ ప్రాజెక్ట్ మంకీ మ్యాన్ తన మీద తనకున్న నమ్మకాన్ని మరింతగా పెంచిందని చెప్పారు. యాక్టింగ్‌కి స్కోప్ ఉన్న కేరక్టర్ చేసినప్పుడు ఆ ఆనందమే వేరుగా ఉంటుందని అంటున్నారు శోభిత. నార్త్ కి వెళ్లకముందే, అక్కడివారితో మంచి బాండింగ్ క్రియేట్ చేసుకుంటున్నారు



# వయాకామ్ 18లో రిలయన్స్‌కు మరో 13% వాటా

న్యూఢిల్లీ : భారత టీవీ వ్యాపారంలో 13% వాటాను రిలయన్స్ ఇండస్ట్రీస్ (ఆర్ఐఎల్)కు రూ.4,286 కోట్లకు విక్రయించడానికి అమెరికాకు చెందిన మీడియా సంస్థ పారామౌంట్ గ్లోబల్ అంగీకరించింది. వయాకామ్ 18లో పారామౌంట్ గ్లోబల్‌కు చెందిన 13.01% వాటా కొనుగోలు చేయడానికి, ఆ కంపెనీకి చెందిన 2 అనుబంధ కంపెనీలతో ఒప్పందంపై సంతకాలు చేసినట్లు ఎక్స్ఛేంజీలకు రిలయన్స్ సమాచారం ఇచ్చింది. ఈ లావాదేవీకి కొన్ని నియంత్రణపరమైన అనుమతులతో పాటు, గతంలో ప్రకటించిన రిలయన్స్, వయాకామ్ 18, స్టార్ డిస్నీ కలిసి చేపట్టే సంయుక్త సంస్థ లావాదేవీ పూర్తి కావడం అవసరమని సెక్యూరిటీస్ అండ్ ఎక్స్ఛేంజ్ కమిషన్(ఎస్ఈసీ)కిచ్చిన సమాచారంలో పారామౌంట్ గ్లోబల్ పేర్కొంది. మొత్తం వాటా 70.49 శాతానికి: ఈ లావాదేవీ పూర్తయితే వయాకామ్ 18లో రిలయన్స్ వాటా 70.49 శాతానికి పెరుగుతుంది. ప్రస్తుతం వయాకామ్ 18లో 57.48% వాటాకు సమానమైన కంపల్సరీ కన్వర్టబుల్ ప్రిఫరెన్స్ షేర్లు ఆర్ఐఎల్‌కు ఉన్నాయి. కామెడీ సెంట్రల్, నికెల్‌ఓడియన్, ఎం టీవీ వంటి ప్రఖ్యాత బ్రాండ్లు సహా 40 టీవీ ఛానళ్లను వయాకామ్ 18 నిర్వహిస్తోంది. ఈ లావాదేవీ పూర్తయ్యాక కూడా వయాకామ్ 18కు తన కంటెంట్ ఇవ్వడానికి కట్టుబడి ఉన్నట్లు పారామౌంట్ తెలిపింది.వయాకామ్18 యజమాని రిలయన్సే: 2014లో నెట్‌వర్క్18ను అప్పటి ప్రమోటరు రాఘవ్ బాల్ తదితరుల నుంచి రిలయన్స్ కొనుగోలు చేసింది. ఈ కొనుగోలులో భాగంగా వయాకామ్ 18 కూడా రిలయన్స్ కిందకే వచ్చింది. 2018లో పారామౌంట్ గ్లోబల్ (అంతక్రితం వయాకామ్) నుంచి అదనపు వాటా కొనుగోలు చేసి తన వాటాను రిలయన్స్ పెంచుకుంది. సోనీతో ఒప్పందం విఫలమయ్యాక.. జీతో వయాకామ్ 18ను విలీనం చేయాలని భావించింది. అయితే అది కూడా జరగలేదు. స్టార్ ఇండియా, వయాకామ్ 18 విలీన ఒప్పందం విషయంలో గత నెలలోనే విజయం సాధించింది.





## పేటియం ఫాస్టాగ్‌ను వాడొద్దు..!




న్యూఢిల్లీ : ప్రస్తుతం పేటియం ఫాస్టాగ్ ఉపయోగిస్తున్న వినియోగదారులు ఇతర విత్త సంస్థల వద్ద కొత్త ఫాస్టాగ్ తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) సూచించింది. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని నివారించేందుకు, ప్రయాణం సులభతరం చేసేందుకు మార్చి 15లోగా ఏదైనా బ్యాంకు నుంచి కొత్తగా ఫాస్టాగ్ తీసుకోవాలని బుధవారం తన అడ్వైజరీలో పేర్కొంది. రెగ్యులేటరీ నిబంధనలు ఉల్లఘించడంతో పేటియం పేమెంట్స్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే. శుక్రవారం నుంచి పేటియం ఫాస్టాగ్ వినియోగదారులు రీఛార్జ్ చేసేందుకు అవకాశం లేదని తెలిపింది. గడువు తర్వాత కూడా వినియోగదారులు టోల్ చెల్లించడానికి ఇప్పటికే ఉన్న బ్యాలెన్స్‌ను మాత్రం ఉపయోగించుకోవచ్చని స్పష్టం చేసింది. పేటియం మాతృసంస్థ వన్97 కమ్యూనికేషన్స్ షేర్లను ఆరు మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు పూర్తిగా విక్రయించాయి. మరో ఆరు ఫండ్ల కంపెనీలో తమ వాటాలను భారీగా తగ్గించుకున్నాయి. మొత్తంగా గత నెలలో ఎంఎఫ్‌లు దాదాపు రూ.380 కోట్లు విలువ చేసే దాదాపు 91 లక్షల షేర్లను వదులుకున్నాయని రిపోర్టులు వస్తోన్నాయి. ఆర్‌బిఐ ఆంక్షల తర్వాత పేటియం షేరు విలువ భారీగా పడిపోయిన విషయం తెలిసిందే. ప్రస్తుతానికి 18 మ్యూచువల్ ఫండ్ల దగ్గర రూ.1,426 కోట్లు విలువ చేసే పేటియం షేర్లు ఉన్నాయి. జనవరిలో 24 ఫండ్లు రూ.3,384 కోట్ల షేర్లను కలిగి ఉన్నాయి. బుధవారం పేటియం షేర్ 4.99 శాతం నష్టపోయి రూ.350.95 వద్ద ముగిసింది.

## ఐకానిక్ భవనాన్ని కొనుగోలు చేసిన రాష్ట్ర ప్రభుత్వం



ఎయిరిండియాకు చెందిన ముంబయిలోని ప్రతిష్ఠాత్మక ఐకానిక్ భవనం యాజమాన్య హక్కులను మహారాష్ట్ర ప్రభుత్వం చేజిక్కించుకుంది. ఈ భవనాన్ని ఆ రాష్ట్ర ప్రభుత్వం రూ.1,601 కోట్లకు కొనుగోలు చేసింది.దీంతో దక్షిణ ముంబయిలోని నారిమన్ పాయింట్ వద్ద ఉన్న ఎయిరిండియా భవనం యాజమాన్య హక్కులను కేంద్రం.. మహారాష్ట్ర ప్రభుత్వానికి అప్పగించింది. ఆస్తుల బదిలీకి తాజాగా ఆమోదం తెలిపింది. 1970ల్లో కేవలం ఈ భవనంలోని ఎలివేటర్‌ను ఎక్కడం కోసమే ప్రజలు క్యూ కట్టేవారట. జేఆర్‌డీ టాటా ఆలోచనలకు తగ్గట్లుగా న్యూయార్క్ ఆర్కిటెక్ట్ జాన్ బర్గీ డిజైన్ చేసిన ఈ 23 అంతస్తుల భవనాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం సొంతం చేసుకుంది. దీన్ని సచివాలయంలోని కొన్ని విభాగాల కోసం ఉపయోగించుకోనున్నట్లు తెలిపింది. కంపెనీ బకాయిపడిన రూ.298.42 కోట్లను మాఫీ చేసేందుకు మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించిందని పెట్టుబడులు, ప్రభుత్వ ఆస్తుల నిర్వహణ విభాగం(దీపం) కార్యదర్శి తుహిన్ కాంత పాండే వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వ నియంత్రణలో ఉన్న ఎయిరిండియాను టాటాలకు విక్రయించినప్పుడు ఎయిర్‌లైన్స్‌కు చెందిన నాన్-కోర్ ఆస్తుల్ని అందులో చేర్చలేదు. దీంతో సంస్థకు చెందిన భూమి, భవనాలు వంటి రూ.14,718 కోట్ల విలువైన వాటిని ఎయిరిండియా అసెట్స్ హెూల్డింగ్ కంపెనీ(ఏఐఏహెచ్ఎల్)కు బదిలీ చేసింది. నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ విమానయాన సంస్థ అయిన ఎయిరిండియాను టాటా గ్రూపు 2021 అక్టోబరులో రూ.18,000 కోట్లకు బిడ్డింగ్‌లో దక్కించుకుంది.

## భారత్‌లో బయోకాన్ ఫార్ములేషన్ వాణిజ్య హక్కులు ఎరిస్ చేతికి

**న్యూఢిల్లీ:** బయోకాన్ అనుబంధ సంస్థ బయోకాన్ బయోలాజిక్స్‌కు చెందిన భారత ఫార్ములేషన్ల వ్యాపారం వాణిజ్య హక్కులను రూ.1,242 కోట్లకు కొనుగోలు చేసినట్లు ఎరిస్ లైఫ్‌సైన్సెస్ గురువారం వెల్లడించింది.ఈ లావాదేవీ వల్ల రెండు ప్రధాన ఇన్సులిన్ బ్రాండ్లు- బసలాగ్, ఇన్సుజెన్‌తో పాటు మెటబోలిక్, ఆంకాలజీ, క్రిటికల్ కేర్ ఉత్పత్తులు తమ చేతికి వచ్చాయని ఎరిస్ తెలిపింది. ఈ లావాదేవీ తర్వాత ఎరిస్ మధుమేహ విభాగ ఫ్రాంచైజీ రూ.1000 కోట్ల ఆదాయాన్ని తాకే అవకాశం ఉందని పేర్కొంది. బయోకాన్ బయోలాజికల్స్‌తో 10 ఏళ్లకు సరఫరా ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు ఎరిస్ తెలిపింది. భారత్‌లో విక్రయించే నిమిత్తం బయోకాన్ తన ఉత్పత్తులను తయారు చేసి, ఎరిస్‌కు సరఫరా చేయాల్సి ఉంటుంది. 'గత నెలలో ప్రకటించిన స్విస్ పేరెంటరల్స్ కొనుగోలు కూడా ఈ ఒప్పందంలో భాగంగా ఉంది. ఈ కొనుగోలు ద్వారా రూ.30,000 కోట్లకు పైగా విలువైన భారత బ్రాండెడ్ ఇంజెక్టబుల్స్ విపణిలోకి మేం అడుగుపెడతాం.





## ఏసీలాంటి చల్లదనం......

కేవలం రూ. 5 వేలకే ఈ కూలర్‌ను ఇంటికి తెచ్చుకోండి.! ఎండలు మండిపోతున్నాయి. రోజురోజుకూ ఉష్ణోగ్రతలు పెరుగుతూపోతున్నాయి. వేడి, ఉక్కపోతకు ప్రజలు ఉక్కిరిబిక్కిరవుతున్నారు. భానుడి భగభగల నుంచి తమను తాము రక్షించుకునేందుకు ఫ్యాన్లు, ఏసీలు, కూలర్లకు పని చెబుతున్నారు.సాధారణంగా ఓ మోస్తరు వేడి అయితే.. ఫ్యాన్ సరిపోతుంది. అది మించితే.. ఏసీ లేదా కూలర్ ఉండాల్సిందే. మరి ప్రస్తుత పరిస్థితుల్లో చాలామంది ఫ్యాన్ల కంటే ఏసీలు, కూలర్ల వైపే మొగ్గు చూపుతున్నారు. మరి మీరు కూడా ఇంటికి ఎయిర్ కూలర్ తెచ్చుకోవాలని ప్లాన్ చేస్తున్నారా.? మీకోసం తక్కువలో దొరికే ఓ కూలర్‌ను ఎంపిక చేశాం. ఇది ప్రముఖ ఈ-కామర్స్ వెబ్‌సైట్ అమెజాన్‌లో అందుబాటులో ఉంది. మరి దాని ఫీచర్లు ఏంటో చూసేద్దాం.సైట్‌లో ఇచ్చిన సమాచారం ప్రకారం.. హవెల్స్ కంపెనీకి చెందిన కాల్ట్ మోడల్ హావెల్స్ హెవీ డ్యూటీ పర్సనల్ ఎయిర్ కూలర్‌పై భారీ తగ్గింపు అందుబాటులో ఉంది. ఈ ఎయిర్ కూలర్‌పై దాదాపు 41 శాతం డిస్కౌంట్ లభిస్తోంది. దీని వాస్తవ ధర రూ. 8,790 కాగా.. డిస్కౌంట్ పోనూ రూ. 5,189కి లభిస్తోంది.



## పేటియంలో 20% ఉద్యోగులపై వేటు




**న్యూఢిల్లీ :** ప్రముఖ డిజిటల్ చెల్లింపుల వేదిక పేటియం మాతృసంస్థ వన్ 97 కమ్యూనికేషన్స్ పెద్ద మొత్తంలో ఉద్యోగులను తొలగించిందని సమాచారం. సంస్థల్లో పని చేస్తున్న 20 శాతం మంది సిబ్బందిపై వేటు వేసిందని రిపోర్టులు వస్తోన్నాయి. మార్చి 15 నుంచి పేటియం పేమెంట్ బ్యాంక్‌పై ఆర్‌బిఐ ఆంక్షలు ప్రారంభం కావడంతో ఈ నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. పొదుపు చర్యల్లో భాగంగా ఇటీవలే 1000 మందిని తొలగించిన పేటియం తాజా చర్యలు ఆ సంస్థ ఉద్యోగులను తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది. ఉద్యోగుల వార్షిక పనితీరు ఆధారంగా వివిధ విభాగాల్లో పని చేస్తున్న వారిని తొలగించాలని నిర్ణయానికి వచ్చింది. కాగా.. తన వినియోగదారులకు మెరుగైన సేవలందించేందుకు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఎఐ) ఆధారిత సొల్యూషన్స్ అమలుపై కేంద్రీకరించడం కూడా ఉద్యోగుల తొలగింపునకు మరో కారణమని ఆ సంస్థ లీకులు ఇచ్చినప్పటికీ.. అసలు కారణాలు వేరే ఉన్నాయని తెలుస్తోంది. తొలగింపులు అంశంపై హెచ్‌ఆర్ విభాగం అధికారులు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో ఒక్కొక్కరిని పిలిచి సమాచారం ఇస్తున్నారు. పేటియం పేమెంట్స్ బ్యాంకింగ్ లిమిటెడ్‌పై శుక్రవారం నుంచి ఆర్‌బిఐ ఆంక్షలు అమల్లోకి రానున్న నేపథ్యంలో గురువారం స్టాక్ మార్కెట్లలో ఓ దశలో పేటియం షేర్ విలువ 5 శాతం శాతం పతనమైంది. బిఎస్ఇలో తుదకు స్వల్ప నష్టంతో రూ.350.65 వద్ద ముగిసింది. ఇంట్రాడేలో రూ.334-362 మధ్య కదలాడింది. గడిచిన ఐదు సెషన్లలో 11.99 శాతం నష్టపోయింది. థర్డ్ పార్టీ పేమెంట్ యాప్‌గా అనుమతించాలని పేటియం పెట్టుకున్న దరఖాస్తును నేషనల్ పేమెంట్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా (ఎన్‌పిసిఐ) పరిశీలిస్తున్న వన్97 కమ్యూనికేషన్స్ షేర్ పతనం కావడం గమనార్హం. ప్రస్తుతం పేటియం ఫాస్టాగ్ ఉపయోగిస్తున్న వినియోగదారులు ఇతర విత్త సంస్థల వద్ద కొత్త ఫాస్టాగ్ తీసుకోవాలని నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (ఎన్‌హెచ్ఎఐ) సూచించింది. టోల్‌ప్లాజాల వద్ద రద్దీని నివారించేందుకు, ప్రయాణం సులభతరం చేసేందుకు మార్చి 15లోగా ఏదైనా బ్యాంకు నుంచి కొత్తగా ఫాస్టాగ్ తీసుకోవాలని బుధవారం తన అడ్వైజరీలో పేర్కొన్న విషయం తెలిసిందే. తొలగింపులు అంశంపై హెచ్‌ఆర్ విభాగం అధికారులు వివిధ విభాగాల్లో పని చేస్తున్న ఉద్యోగుల్లో ఒక్కొక్కరిని పిలిచి సమాచారం ఇస్తున్నారు.

## పేటీఎమ్ యూజర్లకు గుడ్ న్యూస్...

### ఎన్‌పీసీఐ కీలక ప్రకటన..




ప్రముఖ యూపీఐ సంస్థ పేటీఎమ్‌పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిషేధం విధించడం సంచలనంగా మారిన విషయం తెలిసిందే. దీంతో పేటీఎమ్‌ను ఉపయోగిస్తున్న కోట్లాది మంది యూజర్లు ఆందోళనలో పడ్డారు. పేటీఎమ్ సేవలు కొనసాగుతాయా లేదా.? అన్న సందిగ్ధత చాలా మందిలో ఎదురైంది. అయితే తాజాగా దీనిపై నేషనల్ పేమెంట్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా కీలక ప్రకటన చేసింది. పేటీఎమ్‌తో యూపీఐ సేవలను ఉపయోగిస్తున్న కోట్లాది మంది యూజర్లకు ఊరటనిచ్చే వార్తను తెలిపింది. పేటీఎమ్ ముందులాగే పనిచేస్తుందని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నిషేధం కేవలం పేటీఎమ్ పేమెంట్స్ బ్యాంక్‌పై మాత్రమే ప్రభావం చూపుతుందిని, పేటీఎమ్ యూపీఐ సేవలు యథావిధిగా కొనసాగుతాయని తెలిపింది. బహుళ-బ్యాంక్ మోడల్‌లో యూపీఐ చెల్లింపుల కోసం పేటీఎమ్ థర్డ్-పార్టీ యాప్ ప్రొవైడర్ లైసెన్స్ మంజూరు చేసిందని ఎన్‌పీసీఐ స్పష్టం చేసింది. పేటీఎం కోసం పేమెంట్ సిస్టమ్ ప్రొవైడర్‌గా నాలుగు బ్యాంకులు పనిచేయనున్నాయి. యాక్సిస్ బ్యాంక్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యెస్ బ్యాంక్ ఈ జాబితాలో ఉన్నాయి. ఈ విషయమైన ఎన్‌పీసీఐ విడుదల చేసిన ప్రకటనలో.. 'పేటీఎంలో ఇప్పటికే ఉన్న, కొత్త యూపీఐ వ్యాపారులకు మర్చంట్ కొనుగోలు బ్యాంకుగా యెస్ బ్యాంక్ వ్యవహరిస్తుంది.

గరుడ వార్త


## ఈడీ సమన్లు బేఖాతరు...

# సీఎం కేజ్రీవాల్ గైర్హాజరు



న్యూఢిల్లీ: ఢిల్లీ జల్ బోర్డులో అవకతవకలు జరిగాయన్న ఆరోపణలకు సంబంధించి మనీ లాండరింగ్ కేసులో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) సమన్లకు ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ముఖం చాటేశారు. ఈడీ ముందు సోమవారం విచారణకు ఆయన గైర్హాజరయ్యారు. జలబోర్డు టెండరింగ్ ప్రక్రియలో అవకతవకలు జరిగాయంటూ ఈ ఏడాది ఫిబ్రవరిలో రిటైర్డ్ చీఫ్ ఇంజినీర్ జగదీష్ అరోరా, కాంట్రాక్టర్ అనిల్ కుమార్ అగర్వాల్‌ను ఈడీ అరెస్ట్ చేసింది. కాగా ఈడీ జారీ చేసిన సమన్లు చట్టవిరుద్ధమని, ఈడీ కేసు నమోదు చేసిన విషయం కూడా తమకు తెలియదని ఆమ్ ఆద్మీ పార్టీ చెబుతోంది. యాంటీ మనీలాండరింగ్ చట్టం కింద అరవింద్ కేజ్రీవాల్‌పై ఈడీ కేసు నమోదు చేయడం ఇది రెండోసారి. ఇప్పటికే ఆయన ఢిల్లీ ఎక్సైజ్ పాలసీకి చెందిన మనీలాండరింగ్ కేసును ఎదుర్కొంటున్నారు. ఈ కేసులో ఎనిమిదిసార్లు ఈడీ సమన్లు జారీ చేయగా, ప్రతిసారి ఆయన గైర్హాజరవుతూ వస్తున్నారు. 9 వసారి ఈడీ ఇటీవల సమన్లు జారీ చేసింది. ఈనెల 21న తమ ముందు హాజరు కావాలంటూ కేజ్రీవాల్‌ను ఆ సమన్లలో కోరింది.

# ప్రజల ప్రాణాలకు.. రైతులకు గ్యారెంటీ ఏదీ..?

## కాంగ్రెస్ సర్కారును నిలదీసిన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్



హైదరాబాద్: ఆరు గ్యారెంటీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ.. ప్రజల ప్రాణాలకు, తాగునీటికి, రైతుల సాగు నీళ్లకు, విద్యార్థుల స్కాలర్‌షిప్‌లు, పథకాలకు గ్యారెంటీ ఇవ్వడం లేదని.. కేవలం ప్రచార ఆర్భాటం తప్పా మరికొటి లేదని బీఆర్ఎస్ నేత ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మండిపడ్డారు. తెలంగాణ భవన్ ముందు ఆయన మీడియాతో మాట్లాడారు. బీఆర్ఎస్ పార్టీ తన భావజాలానికి దగ్గరగా ఉన్న పార్టీ అన్నారు. అందుకే అందులో చేరుతున్నట్లుగా ప్రకటించారు. సీఎంగా రేవంత్‌రెడ్డి పాలన వదిలేసి, ప్రచారం చేసుకోవడంలోనే ప్రపంచానికి వైబ్రెంట్‌గా ఉన్నారని.. నిజంగా ప్రజలకు సేవ చేయడం లేదని విమర్శించారు. ప్రాణహిత-గోదారి, తుంగభద్ర-కృష్ణ నదులుగా తెలంగాణవాదం, బహుజనం వాదం రెండూ ఒక్కటేనన్నారు. ఒకప్పుడు తెలంగాణవాదం, బహుజనవాదం అణచివేయబడ్డాయన్నారు.

**తెలంగాణ కేసీఆర్ పాలనలో స్వర్ణయుగం చూసింది..**

పోరాటాల ద్వారా, ఉద్యమకారులను కలుపుకొని కేసీఆర్ విముక్తి కల్పించారన్నారు. సీఎంగా కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ ఓ పదేండ్లపాటు స్వర్ణయుగాన్ని చూసిందన్నారు. నాడే తెలంగాణకు ఓ బలమైన, గొప్ప పునాది పడిందన్నారు. అందుకే అధికారం లేకపోయినా ప్రజల గుండెల్లో కేసీఆర్ ఉన్నారన్నారు. చాలామంది నేతలు బీఆర్ఎస్‌ను వీడిపోతున్న తరుణంలో పెద్ద బలగంలా వచ్చిన తనను హక్కున చేర్చుకున్న బీఆర్ఎస్ నేతలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బహుజనవాదం అంటే స్వార్థపరులు ఉండేదికాదని, బహుజనవాదులు అంటే నిస్వార్థపరులు, సేవ కోసం వచ్చేవారేనన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో బహుజనవాదులంతా కేసీఆర్ వెంట నడువాలని వచ్చినట్లు తెలిపారు. బలమైన తెలంగాణను నిర్మించే యజ్ఞంలో భాగస్వాములు కావాలనుకుని బీఆర్ఎస్‌లో చేరుతున్నానన్నారు. తనతో పాటు వచ్చిన బహుజనులకు, అవకాశం ఇచ్చిన కేసీఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. తన గుండెల్లో బహుజనవాదం, మహనీయులు, అమరుల త్యాగాలు ఎప్పటికీ ఉంటాయని గుర్తు చేశారు. తెలంగాణ అమరవీరుల సారాంశంతో, వాళ్లు చూపిన దిశవైపు నడుస్తున్నానని తెలిపారు. తనలో ఎలాంటి స్వార్థం లేదని.. బహుజనులంతా తనను అర్థం చేసుకోవాలని ఆర్ఎస్పీ కోరారు.

**ఎక్కడ గేట్లు ఓపెన్ చేస్తే.. అక్కడికే వెళ్లాలా**

'పాలమూరు బిడ్డనని చెప్పుకుంటున్న సీఎం రేవంత్‌రెడ్డి నేను కూడా పాలమూరు బిడ్డనే. ఒకవైపు నన్ను సుతిమెత్తగా పొగుడుతూనే.. మరోవైపు సుతిమెత్తగా వార్నింగ్‌లు ఇస్తున్నారు. టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఇస్తానని సీఎం ఇచ్చిన ఆఫర్ వస్తావమే. నేను దానిని తిరస్కరించింది కూడా వాస్తవమే. కారణం నేను ప్రజాక్షేత్రంలో ఉండాలనుకున్నా. బీఆర్ఎస్ వైపు వెళ్తే ప్రజలకు సమాధానం చెప్పాలని బెదిరింపులకు దిగుతున్నారు. వాటికి భయపడేది లేదు' అంటూ సీఎం వ్యాఖ్యలను ఆయన ఖండించారు. తెలంగాణ ప్రజలకు ఏ పార్టీలోకి వెళ్లాలో, వెళ్లకూడదో నిర్ణయం తీసుకునే స్వేచ్ఛ లేదా? అంటే మీరు మాకు వార్నింగ్ ఇస్తున్నారా?' అని ప్రశ్నించారు. తాను బీఆర్ఎస్‌లో ఎందుకు చేరకూడదని.. అదేమన్నా అంటరాని పార్టీనా ? అని రేవంత్‌రెడ్డిని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజలకు ఆమాత్రం స్వేచ్ఛలేదా? అని అన్నారు. ఎక్కడ గేట్లు ఓపెన్ చేస్తే.. అక్కడికే వెళ్లాలా? అని సీఎం వ్యాఖ్యలను ఖండించారు.


**పిరికిపందలు.. స్వార్థపరులే వెళ్లారు**

ముఖ్యమంత్రి గేట్లు తెరిస్తే పోయినోళ్లంతా పిరికిపందలని ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు. అక్రమంగా ఆస్తులు సంపాదించిన వారంతా కాపాడుకునేందుకు అక్కడకు వెళ్తున్నారన్నారు. ఇక్కడ తనవెంట వచ్చేవారంతా తమ ఆస్తులను వదిలేసి.. తెలంగాణనే తమ ఆస్తి అనుకొని వచ్చినవారన్నారు. తెలంగాణ రాష్ట్రసాధనలో బలమైన పునాదులు వేసిన బీఆర్ఎస్‌లో ఉంటూ.. అక్రమంగా సంపాదించుకున్న వారే పార్టీ మారుతున్నారని చెప్పారు. 'మీరు గేట్లు ఎత్తితో చాలామంది పిరికిపందలు, అసమర్థులు, స్వార్థపరులు ఆ గేట్ల నుంచి గొర్ల మందల్లా వస్తున్నారు. ఆ గొర్రెల మందలో ప్రవీణ్‌కుమార్ ఒకడు కాలేడు. కాదు కూడా. నిజాయితీతో, నిస్వార్థంగా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేసే నాయకుడ్ని కాబట్టే.. ఆ గొర్ల మందలో కలువలేదని అక్కసుతో ఆ మాటలు అంటున్నవా? సీఎంగారు' అని నిలదీశారు.

**రాష్ట్ర పునర్ నిర్మాణం కోసం..**

'చాలామంది కేసీఆర్ దగ్గర ఎంత ప్యాకేజీ తీసుకున్నావని అడుగుతున్నారు. నేను ప్యాకేజీ తీసుకునేవాడ్ని అయితే.. అధికార పార్టీ గేట్ల దగ్గర కూర్చోనే వాడ్ని కదా! నేను ప్యాకేజీల కోసం వచ్చినవాడ్ని కాదు. ప్రశ్నించడానికి వచ్చిన వాడ్ని. తెలంగాణ పునర్నిర్మాణం అనే యజ్ఞంలో భాగస్వామ్యం కావడం కోసం వచ్చాను. దొంగ ఆస్తులను రక్షించుకుందామని వచ్చినవాడ్ని కాదు.. భయంతో వేరే పార్టీలో చేరేవాడ్ని అంతకంటే కాదు. ఉద్యోగం సహా అన్నీ వదులుకొని రాజకీయ రంగంలోకి వచ్చాను. పోలీసు ఉద్యోగాన్ని పక్కనపెట్టి.. కేసీఆర్ ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని పదేండ్ల పాటు, పది లక్షల మంది విద్యార్థులను ప్రయోజకులుగా చేశాను. నాకు పైసలు అవసరం లేదు. ప్రజాసేవనే ముఖ్యం. ఇప్పటికైనా రేవంత్‌రెడ్డి గారు మీ దారిన రాని వాళ్లను బెదిరించడం బంద్‌చేయాలి. ఎందుకంటే నేను కూడా పాలమూరు బిడ్డనే. నేను కూడా నడిగడ్డ గాలి పీల్చిన.. నడిగడ్డ తిండే తిన్నా. వార్నింగ్‌లు ఇవ్వొద్దు. హోదాను తగ్గించుకోవద్దు' అని హితవు పలికారు. తనను నమ్మి, చివరి వరకు కలిసి ప్రయాణం చేసేందుకు వచ్చిన వారందరికీ, రాష్ట్ర ప్రజలకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

# తీరు మారని ఉత్తర కొరియా



ఉత్తర కొరియా సోమవారం ఉదయం తన తూర్పు సముద్ర జలాల దిశగా పలు స్వల్ప శ్రేణి బాలిస్టిక్ క్షిపణులు ప్రయోగించిందని పొరుగు దేశాలు ఆరోపించాయి. దక్షిణ కొరియా, యుఎస్ సంయుక్త సైనిక విన్యాసాలు ముగిసిన కొన్ని రోజులకు ఉత్తర కొరియా ఈ పరీక్షలకు ఉపక్రమించడం గమనార్హం. ఆ రెండు దేశాల సైనిక విన్యాసాలను దురాక్రమణకు రిహార్సల్‌గా ఉత్తర కొరియా ఆరోపించింది. దాదాపు ఒక నెలలో ఉత్తర కొరియా మొదటి సారిగా క్షిపణి పరీక్ష విన్యాసాలు జరిపింది. భావి దౌత్యంలో తమకు సానుకూలతను పెంచుకునేందుకు నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలకు ముందుగా ఉత్తర కొరియా క్షిపణి పరీక్షలను, యుద్ధం తరహా యత్నాలను ముమ్మరం చేయగలదని బాహ్య విశ్లేషకులు ఇంతకుముందు జోస్యం చెప్పారు. ఉత్తర కొరియా సోమవారం ఉదయం 7.44కు రెండింటిని, 37 నిమిషాల తరువాత మరొకదానిని మొత్తం మూడు క్షిపణులను ప్రయోగించిందని జపాన్ రక్షణ మంత్రిత్వశాఖ తెలిపింది. కొరియా ద్వీపకల్పం, జపాన్ మధ్య జలాలలో ఉత్తర కొరియా క్షిపణులు పడినట్లు జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా పార్లమెంటరీ సమావేశంలో తెలియజేశారు. అవి జపాన్ ప్రత్యేక ఆర్థిక మండలం వెలుపల పడ్డాయని, ఎటువంటి నష్టమూ జరగలేదని, ఎవరూ గాయపడలేదని ఆయన తెలిపారు. ఉత్తర కొరియా పదే పదే జరుపుతున్న బాలిస్టిక్ క్షిపణి పరీక్షలను 'జపాన్, ప్రాంతం, అంతర్జాతీయ సమాజం శాంతి, భద్రతకు ముప్పు కలిగించే' చర్యలుగా కిషిదా ఖండించారు. ఉత్తర కొరియా క్షిపణి పరీక్ష కార్యకలాపాలకు జపాన్ తీవ్ర నిరసన తెలియజేసిందని ఆయన చెప్పారు. ఎటువంటి బాలిస్టిక్ క్షిపణి పరీక్షలు జరపకుండా ఉత్తర కొరియాపై ఆంక్షలు విధిస్తున్న ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి తీర్మానాలను అవి ఉల్లంఘించాయని కిషిదా ఆరోపించారు.

# మాజీ గవర్నర్లు ఎన్నికల బరిలో దిగవచ్చా?



న్యూఢిల్లీ: లోక్‌సభ ఎన్నికలకు ముందు ఒక ఆసక్తికర పరిణామం చోటుచేసుకుంది. తెలంగాణ గవర్నర్, పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవులకు డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ సోమవారం రాజీనామా చేశారు. తెలంగాణ గవర్నర్ పదవితోపాటు పుదుచ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ పదవికి డాక్టర్ తమిళిసై సౌందరరాజన్ రాజీనామా చేశారని, ఇఆమె తన రాజీనామా లేఖను రాష్ట్రపతికి సమర్పించారని రాజ్‌భవన్ ఒక అధికారిక ప్రకటనలో తెలిపింది. కొత్తగా ఏర్పడిన తెలంగాణ రాష్ట్రానికి రెండవ గవర్నర్‌గా 62 సంవత్సరాల తమిళిసై ఉన్నారు. ఆమె బిజెపిలో మళ్లీ చేరి ఆ పార్టీ తరఫున తమిళనాడు నుంచి లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేస్తారని వార్తలు వస్తున్నాయి.

గతంలో ఆమె తమిళనాడు బిజెపి అధ్యక్షురాలిగా కూడా పనిచేశారు. అయితే మాజీ గవర్నర్లు ఎన్నికల్లో పోటీ చేయవచ్చా అన్న ప్రశ్న చాలామందిలో వ్యక్తమవుతోంది.రాజ్యాంగం ప్రకారం మాజీ గవర్నర్లు ఎన్నికల్లో పోటీ చేయరాదన్న నిబంధన ఏదీ లేనప్పటికీ 2014లో బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఎ ప్రభుత్వం అధికారంలోకి రాక ముందు వరకు గవర్నర్ కార్యాలయాన్ని అధికార పార్టీకి చెందిన సీనియర్ నాయకుల క్రియాశీల రాజకీయాల ముగింపునకు సూచనగా పరిగణించేవారు. గవర్నర్లుగా బాధ్యతలు నిర్వర్తించి తిరిగి ఎన్నికల్లో పోటీ చేసి పదవులు చేపట్టిన రాజకీయ నాయకులు బహు అరుదుగా కనిపించేవారు. అయితే ఇప్పుడు పరిస్థితిలో మార్పువచ్చింది. రాష్ట్ర రాజకీయాలలో కూడా గవర్నర్ల జోక్యం పెరుగుతోందని బిజెపియేతర ప్రతిపక్షాలు పాలిస్తున్న రాష్ట్రాల నుంచి పెద్ద ఎత్తున విమర్శలు వినిపిస్తున్నాయి. కొందరు మాజీ గవర్నర్లు సైతం ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకుంటున్నారు. ఇందుకు ఉదాహరణగా..అరుణాచల్ ప్రదేశ్ మాజీ గవర్నర్ జెజె సిగ్ పంజాబ్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో కెప్టెన్ అమరీందర్ సింగ్‌పైన పోటీ చేశారు. పదవీ విరమణ అనంతరం జెజె సింగ్ 2008 జనవరిలో అరుణాచల్ ప్రదేశ్ గవర్నర్‌గా నియమితులయ్యారు. గవర్నర్ పదవీకాలం పూర్తయిన అనంతరం శిరోమణి అకాలీ దళ్‌లో చేరి 2017 పంజాబ్ అసెంబ్లీ ఎన్నికల్లో ఆ పార్టీ తరఫున పాటియాలా అర్బన్ నుంచి కెప్టెన్ అమరీందర్ సింగ్‌పై పోటీ చేసి ఓటమి పాలయ్యారు. 2019లో శిరోమణి అకాలీ దళ్(తక్షలి)లో చేరి ఖదూర్ సాహిబ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి పోటీ చేసి పరాజయం పాలయ్యారు. మిజోరం మాజీ గవర్నర్ కుమ్మనం రాజశేఖర్ కూడా ఇదే కోవకు చెందుతారు. 2019 లోక్‌సభ ఎన్నికలలో కేరళలోని తిరువనంతపురం నుంచి పోటీ చేసి మాజీ కేంద్ర మంత్రి శశి థరూర్ చేతిలో ఓడిపోయారు.

మళ్లీ 2021 కేరళ అసెంబ్లీ ఎన్నికలలో నెమామ్ నుంచి పోటీ చేసి మరోసారి పరజయాన్ని చవిచూశారు. బిజెపియేత పార్టీలు అధికారంలో ఉన్న రాష్ట్రాలలో గవర్నర్ల ద్వారా బిజెపి రాజకీయాలు చేస్తోందంటూ ప్రతిపక్షాలు తరచు ఆరోపిస్తున్నాయి. తమిళనాడు, కేరళలోని ప్రభుత్వాలైతే ఆయా రాష్ట్రాల గవర్నర్లపై సుప్రీంకోర్టు మెట్లు కూడా ఎక్కాయి. తమిళనాడులో డిఎంకె ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన బిల్లులను గవర్నర్ ఆర్ఎన్ రవి తొక్కిపెట్టారన్న ఆరోపణలు కూడా అధికార పార్టీ నుంచి వచ్చాయి. తెలంగాణ, పంజాబ్ ప్రభుత్వాలు కూడా గతంలో గవర్నర్లపై ఇవే ఆరోపణలు చేశాయి. పాలనలో గవర్నర్ల జోక్యాన్ని, కల్పిస్తున్న అవరోధాలను సుప్రీంకోర్టులో ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు సవాలు చేశాయి.

## చేవెళ్ల ఎంపీ సీటు రూ. 100 కోట్లకు బేరం..!

# రంజిత్ రెడ్డిపై మండిపడ్డ పటోళ్ల కార్తీక్ రెడ్డి




హైదరాబాద్ : చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డిపై బీఆర్ఎస్ నాయకుడు పటోళ్ల కార్తీక్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. రంజిత్ రెడ్డి తన స్వార్థం కోసం కన్నతల్లి లాంటి బీఆర్ఎస్ పార్టీని వీడి.. కాంగ్రెస్‌లో చేరారని ధ్వజమెత్తారు. చేవెళ్ల ఎంపీ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్ముకుందని స్థానిక కాంగ్రెస్ నాయకులు మాట్లాడుకుంటున్నట్లు తెలిసిందని కార్తీక్ రెడ్డి తెలిపారు. తెలంగాణ భవన్‌లో పటోళ్ల కార్తీక్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.

రాజకీయాల్లో అవకాశాలు, అవసరాల కోసం పార్టీలు మారుతుంటారు. ఇవాళ దేశ రాజకీయాల్లో ఉన్న 90 శాతం మంది నాయకులు పార్టీలు మారుతున్న వారే. ఇది సర్వ సాధారణం. మోసం, దగా, నయవంచన, వెన్నుపోటు పొడిచే వారి గురించి ప్రజలకు చెప్పాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. చేవెళ్ల నుంచి లోక్‌సభకు ప్రాతినిధ్యం వహిస్తున్న రంజిత్ రెడ్డి బీఆర్ఎస్ పార్టీకి మోసం చేశారు. ఇదంతా ఆయన గురించే. ఐదేండ్ల కిందట మా ప్రాంతానికే కాదు.. రాష్ట్రానికి ఆయన ఎవరో తెలియని వ్యక్తి. ఆయన కరీంనగర్ వ్యక్తి అయినప్పటికీ.. పార్టీకి అండగా ఉన్నాడని చెప్పి, కేసీఆర్ చేవెళ్లలో అవకాశం ఇచ్చారు. కేసీఆర్ ఆదేశాల మేరకు రంజిత్ రెడ్డిని ఎంపీగా గెలిపించాం. మా ప్రాంతం వ్యక్తి కాకపోయినా కూడా మా ప్రాంతం ఆయనను గౌరవించింది. నాయకత్వం కూడా గౌరవించింది అని కార్తీక్ రెడ్డి తెలిపారు. రంజిత్ రెడ్డిని ఒక నాయకుడిగా తీర్చిదిద్దింది కేసీఆర్ అని కార్తీక్ రెడ్డి స్పష్టం చేశారు. రంజిత్ రెడ్డి తన కెరీర్ గ్రోత్‌లో కేసీఆర్ పాత్ర ఉందని పలుమార్లు చెప్పారు. తెలంగాణ ప్రాంతానికి ఒక పౌల్ట్రీ అసోసియేషన్ ఉండాలని, దానికి రూపకల్పన చేసింది కూడా కేసీఆరే. ఆ అసోసియేషన్‌కు రంజిత్ రెడ్డిని ప్రెసిడెంట్‌ను చేసింది కూడా కేసీఆరే. కష్టాల్లో ఉన్నప్పుడు పార్టీకి అండగా ఉండాల్సింది పోయి పార్టీని వీడడం ఎంత వరకు సమంజసం. అవకాశాలు, స్వార్థాల కోసం ఈ నయవంచన అవసరమా..? అని పటోళ్ల కార్తీక్ రెడ్డి ప్రశ్నించారు. చేవెళ్ల పార్లమెంట్ సీటును కాంగ్రెస్ పార్టీ రూ. 100 కోట్లకు అమ్మేసిందని కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు మాట్లాడుకుంటున్నారు. జెండాలు మోసి పార్టీని నిలబెట్టిన వారికి ఫలితం లేకుండా పోతుందని స్థానిక నాయకత్వం ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. డబ్బు మూటలతో పార్టీ టికెట్లు, కార్యకర్తలను మీ వెంట తిప్పుకోవచ్చు. డబ్బు మూటలతో ప్రజలను కొనలేరు, ఓట్లను కొనలేరు. చేవెళ్ల ప్రాంత ప్రజలు మిమ్మల్ని తప్పకుండా ఓడగొడుతారని రంజిత్ రెడ్డిపై పటోళ్ల కార్తీక్ రెడ్డి నిప్పులు చెరిగారు.

## 420లు 400 సీట్లు గెలుస్తామంటున్నారు..

# బీజేపీపై ప్రకాశ్ రాజ్ తీవ్ర వ్యాఖ్యలు



కేంద్రంలోని అధికార బీజేపీ పై ప్రముఖ నటుడు ప్రకాశ్ రాజ్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. '420'లు (మోసానికి పాల్పడినవారు) వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో 400 సీట్లు గెలుస్తామని అంటున్నారని, ఇవి అహంకారంతో కూడిన వ్యాఖ్యలని మండిపడ్డారు. ప్రజాస్వామ్యంలో ఒకే పార్టీ 400 కంటే ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం లేదని ఆయన అభిప్రాయపడ్డారు. కర్ణాటకలోని చిక్కమంగళూరులో ఆదివారం మీడియాతో ప్రకాశ్ రాజ్ మాట్లాడారు. ప్రధాని మోదీ, బీజేపీ పేరు ప్రస్తావించకుండా తనదైన శైలిలో విమర్శలు గుప్పించారు.

'లోక్‌సభ ఎన్నికల్లో 400 సీట్లు సాధిస్తామని 420లు చెబుతున్నారు. అలా చెప్పే రాజకీయ పార్టీ కాంగ్రెస్ లేదా ఇతర పార్టీ ఏదైనా కావొచ్చు. అలా చెప్పడం అహంకారమే అవుతుంది. ప్రజాస్వామ్యంలో ఒకే పార్టీ 400.. అంతకన్నా ఎక్కువ సీట్లు గెలుచుకునే అవకాశం లేదు. ప్రజలు ఓటు వేస్తేనే సదరు అభ్యర్థి గెలుస్తారు. అలాంటిది ఓ రాజకీయ పార్టీ, ఆ పార్టీ నేత తమ పార్టీ ఇన్ని సీట్లు గెలుస్తామని ఎలా చెబుతుంది. దీనిని ముమ్మాటికీ అహంకారం అనే అంటారు' అని ప్రకాశ్ రాజ్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

కాగా, కేంద్రంలో వరుసగా రెండు సార్లు అధికారం చేపట్టిన బీజేపీ ఈ సారి కూడా ఎన్నికల్లో విజయం సాధించి అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని తహతహలాడుతోంది. ఈ నేపథ్యంలో గెలుపే లక్ష్యంగా ముందుకుసాగుతోంది. ఈ ఎన్నికల్లో ఎన్డీయే 400 కంటే ఎక్కువ సీట్లలో విజయం సాధిస్తుందని ప్రధాని మోదీ సహా కమలం పార్టీ నేతలు విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. 400 సీట్లతో ఎన్డీయే మళ్లీ అదికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇదే విషయాన్ని ఫిబ్రవరి 5న రాజ్యసభలో ప్రధాని మోదీ కూడా చెప్పిన విషయం తెలిసిందే. రాష్ట్రపతి ప్రసంగంపై ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. 'కేంద్రంలో మూడోసారి ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడటానికి ఇంకా ఎంతో దూరం లేదు. గరిష్టంగా 100-125 రోజులు మిగిలి ఉన్నాయి. ఈ సారి 400 సీట్లు గెలుస్తాం. దేశం మొత్తం 'అబ్కీ బార్, 400 పార్' అంటోంది' అంటూ ధీమా వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రకాశ్ రాజ్ పై విధంగా వ్యాఖ్యలు చేశారు.

## హైదరాబాద్‌లో పలుచోట్ల వర్షం.. చల్లబడిన వాతావరణం

హైదరాబాద్ నగరంలో పలుచోట్ల సోమవారం సాయంత్రం వర్షం కురిసింది. మియాపూర్, చందానగర్ పరిసర ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. వర్షం నేపథ్యంలో హైదరాబాద్‌లో వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. ఇటీవల ఎండలు దంచికొడుతున్నాయి. మార్చికి ముందే ఎండలో తీవ్రరూపం దాల్చడంతో జనం వేడి, ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరయ్యారు. తాజాగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడడంతో ఊపిరి పీల్చుకుంటున్నారు. ఖఇదిలా ఉండగా.. రాగల మూడురోజుల్లో హైదరాబాద్, రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజ్‌గిరి జిల్లాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో వర్షం కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది.

Printed, Published and owned by **VISHWANATH V**, Printed at S A Printers D No 3 92 Shed No 2, Sy No 45 and 49, Sadashiv Nagar Narapally Village, Ghatkesar Mandal, Medchal - Malkajgiri District, Telangana - 501301.
and Published from D.No. 5-87, Near Gandhi Statue, Aliyabad, Shamirpet (M) - 500 078, Medchal-Malkajgiri District, Telangana State.
Editor : **VISHWANATH V**, **RNI Regd. No. TELTEL/2023/86207**, Phone No. 8977598262, Email Id : reportervishwanath@gmail.com